# నాగార్జునసాగర్‌లో జలసందడి



నీళ్లు విడుదల చేస్తున్న కలెక్టర్

*నాగార్జునసాగర్ 05 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో రెండు పంటలకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యానికి చేరువలో ఉన్నందున సోమవారం ఆయన నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రెస్ట్ గేట్లను తెరిచి సాగు నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ

16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 06, ఆగష్టు 2024 16 పేజీలు


# నిధులు రాక భారమైన.. నిర్వహణ






## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 314 రైతు వేదికలు

## నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదన

## నిర్వహణపై ప్రభుత్వము దృష్టి సారించాలంటున్న రైతులు

8 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

**రాష్ట్రషంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవ సాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. సంవత్సరానికి రెండు పంటలు పండించేందుకు నిరంతరము శ్రమి స్తున్నారు. వ్యవ సాయమే జీవనా ధారంగా జీవనాన్ని సాగిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోయినప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలు లేక ఉన్న అవకాశాలను, నీటి వనరులను వినియోగించుకొని వ్యవ సాయాన్ని చేస్తున్నారు. ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.**

రైతు భరోసా, రైతు బీమా, రూ.రెండు లక్షల రుణమాఫీ, కొత్తగా రుణాల మంజూరు, సబ్సిడీపై యంత్ర పరికరాలు తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ రైతులను రాజును చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. గత ప్రభుత్వము రైతుల సంక్షేమ దృశ్య క్లస్టర్ గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణము చేపట్టింది. మూడు నాలుగు గ్రామాలు కలిపి క్లస్టర్ పాయింట్‌లో రైతు వేదికల నిర్మాణము చేపట్టారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు గాను, శిక్షణ తరగతుల నిర్వహణకు గాను రైతు వేదికలు ఉపయోగపడేలా నిర్మించారు. 2021 సంవత్సరంలో క్లస్టర్ గ్రామాల్లో వేదికల నిర్మాణము జరిగింది. వేదికల నిర్వహణకు ప్రభుత్వము ప్రతినెల నిధులు విడుదల చేయాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. రైతు వేదికల నిర్వహణ అధికారులకు భారంగా

## వార్త ఎఫెక్ట్

2 లో..


- అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ సంస్థ మూసివేత
- అనుమతులు పొందినప్పుడే సంస్థ తెరవాలని సూచన
- నకిలి సంస్థను చూసి యువత మోసపోవద్దు
- పలు విద్యావేత్తల సూచన

# వార్త కథనానికి అప్రమత్తమైన పోలీసులు




**చింతపల్లి,5ఆగష్టు,ప్రభాతవార్త:**

అనుమతులు లేకుండా నకిలీ సంస్థలను ఏర్పాటు చేస్తూ యువతను మోసం చేస్తున్నవారిపై ,పలు నకిలీ సంస్థల యాజమాన్యాలపై పోలీస్ వ్యవస్థ డేగ కన్ను వేసినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో ఇటీవల వార్త దిన పత్రికలో " ఓ యువత ఆలోచించి అడుగేయ్..." అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా పోలీస్ యంత్రాంగం యువత మోసపోవద్దనే ఉద్దేశంతో తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబందించి దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న ఎలాంటి అనుమతులు లేని ఒక నకిలీ కేంద్రాన్ని గుర్తించి అనుమతి పత్రాలు వచ్చేంతవరకు సదరు సంస్థ కార్యాలయానినన మూసి ఉంచాలని పోలీసులు ఆదేశించినట్లు తెలుస్తుంది. ఇదే తరహాలో చింతపల్లి మండలంలోని విటి



# నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా రిజిస్ట్రేషన్‌లు

8 లో..



- సబ్ రిజిష్టర్ కార్యాలయాలపై ఫోకస్ పెంచిన విజిలెన్స్ శాఖ
- ఇలా విధుల్లో చేరి, అలా దీర్ఘకాలిక సెలవుల్లోకి.....
- అధికారులకు అంతుచిక్కని దీర్ఘకాలికల సెలవులు

*భువనగిరి, ప్రభాతవార్త :*

**బదిలీ ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపు తుందన్న సమాచారం బయటకు వెల్లడి కావడంతో కొంతమంది రిజిష్టర్‌లు నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా రిజిస్ట్రసేషన్ పర్వాన్ని తెరలేపారన్న ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 15 సబ్ రిజిష్టర్ కార్యాలయాలు ఉండగా .. యాదాద్రి జిల్లాలో మోత్కూరు, యాదగిరిగుట్ట, భువనగిరి, బీ.బీ.నగర్, చౌటుప్పల్, రామన్నపేట మండల కేంద్రాల్లో సబ్ రిజిష్టర్**

కార్యా లయాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్‌ల పర్వాన్ని కొనసాగించాల్సిన కొంతమంది సబ్ రిజిష్టర్‌లు దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దు కోవాలన్న చందంగా నిషేధిత జాబితాలో ఉన్న భూము లను గతంలో నిబంధనలకు విరుద్దంగా ఉండి తిరస్కరణకు గురైన డాక్యుమెంట్లను రైటర్ల ద్వారా తెప్పించుకుని బదిలీల పర్వానికి కొద్ది రోజుల ముందే దర్జాగా రిజిస్ట్రేషన్‌ల పర్వాన్ని ముగించారన్న ఆరోపణలు యాదాద్రి జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. రెండు చేతులా అక్రమ సంపాదన కలిచి వచ్చే సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో

# రవాణా రంగ సమస్యల పరిష్కారానికి కృషి



- దేశ ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగం కీలకం
- కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా
- భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..

*కోదాడ ప్రభాతవార్త:*

దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ది కోదాడ లారీ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లారీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. పలు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని, పాతలారీలకు

# స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, అగస్టు 5 ప్రభాతవార్త*

కాలుష్య రహిత, ఆరోగ్యకర సమాజం కొరకు విధిగా మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రతతో పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఈనెల 5 నుండి 9 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్య క్రమాన్ని మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ఆర్డీఓ. జి.శ్రీనివాస్ రావు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, తహశీల్దార్ హరిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ఈ కార్య






క్రమంలో పల్లెలు, పట్టణాల్లో పరిసరాలపరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచేలా నిర్దిష్ట కార్యాచరణతో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాలమహిళలు, యువజన స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమన్వయంగా పనిచే యాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజాభాగస్వామ్యంతో నిర్వ హించే ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లోని మురికివాడల్లో డ్రైడే పాటించి సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. ప్రజలకు శుద్దమైన తాగునీరందించేనీటి ట్యాంకులను క్లోరినేషన్‌తో శుభ్రం చేయడంతో పాటు, పైపులైన్ లీకేజీల్ని అరికట్టి, నీటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేకాధికారిశంకర్‌రావు, డిప్యూటి డిఎంహెచ్ఓ గీతావాణి, డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిఓ రమేష్, ఇంచార్జి ఎపిఓ కళావతి, గ్రామకార్యదర్శి విజయ్‌కుమార్, సిసి రాజేష్‌తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం

*నకిరేకల్ 05 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పట్టణంలోని మెయిన్ సెంటర్ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి పాఠశాలలోని సరస్వతిదేవి విగ్రహానికి పూలమాల వేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఎమ్మెల్యే వేముల వీరేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం పేరుతో మన ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పట్టణంలో పరిశుభ్రత, పచ్చదనం ఉండాలని 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మనం ఈ పట్టణాన్ని ఆదర్శంగా పచ్చదనంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇంట్లో నీడను, పండ్లనిచ్చే చెట్లను పెంచాలని మొక్కకు జీవం పోస్తే అది మనకు జీవితాన్ని ఇస్తుందని అన్నారు. పాఠశాలను దత్తత తీసుకున్నందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని ఆయా వార్డు కౌన్సిలర్లు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మండల రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు

# రవాణా రంగ సమస్యల పరిష్కారానికి కృషి

మొదటి పేజీ తరువాయి



గ్రీన్ టాక్స్ తగ్గించడంతోపాటు ఏపీ, తెలంగాణ చెందిన వేల లారీలు కేవలం ఈ రెండు రాష్ట్రాల మధ్య సరుకు రవాణా చేస్తుంటాయని, వీటికి కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరి లారీ యజమానులకు డబ్బులు ఆదా అవుతుందని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ఇన్సూరెన్స్, డీజిల్ ధరలతో రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. లారీ యజమానుల కష్టాలు తనకు తెలుసు అని, వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రవాణా రంగం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. సభా కార్యక్రమానికి ముందు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ అప్పాజీ, ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, తెలంగాణ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, కోదాడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూనం కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి అప్రమత్తమైన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

విటి నగర్‌లో ఉన్న ఒక సంస్థకు లేబర్ ఆఫీస్‌నుండి ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తోంది. ఐనా ఆ కార్యాలయంలో సుమారు 30 మంది నిరుద్యోగులు సదరు సంస్థలో విధులు నిర్వ హించడం గమనార్హం... ఏది ఏమైనా యువత ఆలోచించి ముందు చూపుతో అడుగేసిన ఎడల భవిష్యత్తులో సత్ఫలితాలు సాధించడంలో పెద్ద సమస్యేమి తలెత్తదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి కృషి

**-ప్రజా సమస్యలు పట్టించుకొని అధికారులపై చర్యలు**

**-ఎడమ కాలువ పరిధిలోనిఅన్ని చెరువులు నింపాలి**

**-నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి**

**-అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి**

**-నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**

*కోదాడ ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలపై స్పందించకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కాశీనాథ్ ఫంక్షన్ హాల్ నందు హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్





స్కీములపై ఆర్ అండ్ బి, పిఆర్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులను నేరుగా ప్రశ్నించి సమస్యలపై చర్యలు తీసుకోనందుకు అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని ఆదేశించారు. సమీక్ష సమావేశాల్లో సమస్యలపై అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాల చెరువులని యుద్ధ ప్రాతిపదికన నింపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెరువులు నింపడానికి ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే నేరుగా సంప్రదించాలని కోరారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న రహదారుల నిర్మాణములకు, లింక్ రోడ్ల నిర్మాణాలకు రైతులు తమ సొంత స్థలాల పరిధిలో ఉండాలని, ప్రభుత్వ పరిధిలోకి వచ్చినట్లయితే సంబంధిత అధికారులు సర్వే జరిపి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత సమస్యలపై అధికారులు అలసత్వం వహించొద్దన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ముత్యాల బ్రాంచ్ లెఫ్ట్ కెనాల్ పరిధిలో 160 ఎకరాలు, జాన్ పాడు లిఫ్ట్ పరిధిలో 45 ఎకరాలు ప్రభుత్వానికి అవసరం ఉన్నందున రైతులకు ప్రభుత్వం డబ్బు చెల్లించి అక్వైర్ చేసేందుకు సిద్ధంగా ఉందని, అందుకు రైతులు సహకరించాలని కోరారు. రైతులు పొలాల వద్ద ఉన్న వ్యవసాయ పరికరాలు, లిఫ్ట్ ఇరిగేషన్‌ల వద్ద ఉన్న మోటార్లను విద్యుత్ వైర్లను రాత్రివేళలో చోరీకి గురవుతున్నాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి ఆ ప్రాంతంలో రైతాంగ వ్యవసాయ పరికరాలను చోరీ చేస్తున్న దొంగల ముఠాని పట్టుకోవడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇరిగేషన్ ఈఈ ఇన్చీర్ కనకరత్నం, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, నల్లపాటి శ్రీనివాస్, బొలిశెట్టి నాగేంద్రబాబు, గెల్లి రవి, అధికారులు డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం, డిఈ వెంకట కృష్ణయ్య, ఇరిగేషన్ ఎసీ రమేష్, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డీఓ శ్రీనివాసు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, ఆగస్టు 5 ప్రభాతవార్త*

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో నగరాభివృద్ధికి ధీటుగా అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. రూ.7 కోట్లతో జాతీయ రహదారి నుంచి 1.4 కిలో మీటర్ల మేర వలిగొండ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ పనులు, రూ.21 కోట్లతో కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకం నిధుల కింద నిర్మించతలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను స్థానిక 10వ వార్డులో ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్నా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. చౌటుప్పల్‌లో తాగునీటి సరఫరా వ్యవస్థ సరిగ్గా లేదన్నారు. హైదరాబాద్ లో ఉన్న వ్యవస్థను చౌటుప్పల్‌లో కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నీరు సరిగ్గా రావడం లేదని, భవిష్యత్తులో 3600 ఇండ్లల్లో



27 కిలో మీటర్ల పైపులైన్ నిర్మాణం చేపట్టా స్వచ్ఛమైన నీటిని అందించేందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. పేదలకు ఇండ్లు రాలేదని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తే దేశం మొత్తం మునుగోడు వైపు చూసిందని, అభివృద్ధి విషయంలో సైతం మునుగోడు వైపు దేశం చూసే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాజకీయాలను పక్కన బెట్టి ప్రజల కోసం పాటుపడతానన్నారు. ట్రిపుల్ ఆర్‌ను అనుసంధానం చేసేలా రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. చెరువు లోతట్టు ప్రాంతాన్ని కాపాడేందుకు సర్వీజు రోడ్డులో అలుగునీరు పారేలా కాలువ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. పట్టణంలో రూ.82 క్లోత్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగు తుందన్నారు. కాగా అంతకు ముందు స్థానిక లక్కారంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ పథకం కింద మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. హరితహారంలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, డిఇ మనోరమ, ఎఇ వెన్నెల, కౌన్సిలర్లు సుల్తాన్ రాజు, బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, బాలరాజుగౌడ్, తాడూరి పరమేష్, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, బొంగు జంగయ్యగౌడ్, పోలోజు శ్రీనివాసచారి, దేవ రాజు, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, ఒడి.హన్సుబాయి, చింతల సాయిలు ఎండి.చాంద్‌పాషా, నారాయణ పురం మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెవి లేని పిల్లవాడికి కొత్త చెవి ఏర్పాటు



*బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో పుట్టినప్పటి నుంచి చెవి లేని పిల్లవాడికి కొత్తగా చెవి ఏర్పాటు చేసినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ॥వికాస్ బాటియా, మెడికల్ సూపరింటెండెంట్ డా॥అభిషేక్ అరోరాలు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఒక సంచలనాత్మక చెవి పున నిర్మాణ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి కావడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. రోగి పుట్టినప్పటి నుంచి అబ్సెంట్ ఇయం "(మైక్రోషియా)తో ఒపిడికి సమర్పించబడిన ఒక వృద్ధుడు. ఎయిమ్స్ బీబీనగర్‌కి రాకముందు అతను చాలా ఆస్పత్రులను సంద్రించాడని, అక్కడ అతను పరిష్కారం రాలేకపోయిందన్నారు. చివరకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వచ్చిన సందర్భంగా వారికి బరోసా ఇచ్చారు. అలాంటి సందర్భంలో రోగి తీవ్రమైన మానసిక గాయం, వెంట్రుకల కింద చెవులు దాచుకోవడం, ముఖ్యంగా ఆడ వారు సౌందర్య సమస్యలతో బద పడుతున్నారు. ఇయర్ రింగ్స్ లేదా ఓమామెంట్స్ ధరించలేకపోవడం వంటి సమస్యలతో బాదపడుతున్న తరుణంలో ప్లాస్టిక్ సర్జరీతో పరిష్కరించినట్లు తెలిపారు. ఆపరేషన్ ఆరు గంటల సమయం పట్టిందన్నారు. రోగి స్వంత ఎముక మృదులాస్థిని ఉపయోగించి చెవిని తయారు చేసినట్లు తెలిపారు. పక్క టెముకల నుంచి తీసిన మృదులాస్థికను చెవి ఆకారంలో చెక్కి చెవిలేని ప్రాంతంలో చెవిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ అయిన తర్వాత 7 రోజుల తర్వాత రోగిని ఇంటికి పంపినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ రోగిలో విశ్వాసాన్ని పెంచడంతో పాటు సాదారణ స్థితిని ఇస్తుందన్నారు. రోగి ఎముక మృతాలాస్థిని ఉపయోగించడం వల్ల కలిగేసిలికాన్ ఇంప్లాంట్‌ల మాదిరిగా కాకుండా విజయానికి అధిక అవ కాశాలను కలిగి ఉంటుందన్నారు. ఎయిమ్స్‌లో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా, మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరాల నాయకత్వంలో పుట్టుకతో వచ్చే వైకల్యాలను, లోపాలను పరిష్కరించడం ప్రారంభించామని, కాలిన గాయాలు, ప్లాస్టిక్ సర్జరీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥మూలా రోహిత్‌బాబు తెలిపారు. ఈ సర్జరీని మైనర్ సర్జరీలు చేసి, రీకన్‌స్ట్రక్టెడ్ చెవిని మరింత శుద్ధి చేసి సాదారణ రూపాన్ని అందించడం జరిగిందన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త*

శ్రీ అన్నపూర్ణేశ్వరీ ఆశ్రమం ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆగస్టు 6న ఏర్పాటు చేయడం జరిగిందని, మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ జగన్ అన్నారు. సోమవారం మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త*





సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన మల్లేపల్లి శ్రీకాంత్‌రెడ్డి(35) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. చిమిర్యాల సమీపంలో రోడ్డు పక్కనే మోటార్ సైకిల్ పైనుంచి ఎగిరిపడి ముళ్ల పొదల్లో పడిఉన్న విషయాన్ని సోమవారం ఉదయం చుట్టు పక్కల వారు చూసి పోలీసులకు సమాచారం అందిచడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్‌కు తరలించారు. ఈ మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## బహిర్భుమికి వెళ్లిన వ్యక్తి మృతి

*బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో కెఎస్ఎస్ వెంచర్‌లో ఆదివారం రాత్రి బహిర్భుమికి వెళ్లిన సూపర్‌వైజర్ బొంత ముత్యాలు అనుమానాస్పదంగా మృతి చెందాడు. మల్లాపూర్‌లోని అశోక్‌నగర్‌కు చెందిన మృతుడు గత నాలుగు నెలల నుంచి వెంచర్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఈ విషయంపై మృతుని భార్య బొంత నాగమ్మ సోమవారం పోలీసులకు తన భర్త మృతిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు ధర్యాప్తు చేసుకుని జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుక్కను ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*



కుక్కను ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమ వారం ఉదయం కొండమల్లేపల్లి చౌరస్తాలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దఅడిశర్లపల్లి మండలం బాలాజీ నగర్‌కు చెందిన మెగావత్ సాహు(55) అంగడిపేట నుండి ఆటో నడుపుకుంటూ కొండమల్లేపల్లికి రాగానే చౌరస్తాలో రోడ్డుకు అడ్డంగా వచ్చిన కుక్క ఆటోకి తగలడంతో ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ సాహు ఆటో నుండి కింద పడి తలకు తీవ్ర గాయాలైయ్యాయి. చికిత్స నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి హైదరాబాద్‌కు తరలిస్తుండగా మరణించాడని తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒక కుమార్తెకు వివాహం జరిగింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యాల రాంమూర్తి తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి

**హాలియా, అగస్టు 05, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం వారోత్సవాలలో భాగంగా హాలియా జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాజారమేష్, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రజలకు పచ్చదనం స్వచ్ఛతనంపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.



# ప్రజల ఆరోగ్య ప్రమాణాల మెరుగుదలకు స్వచ్ఛదనం-పచ్చదనం

**కోదాడ ప్రభాతవార్త:**
పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించి తద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మెరుగు పరచాలనే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలందరూ భాగస్వాములై ముందకు తీసుకెళ్లాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు. సోమవారం స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమ ప్రారంభత్సోవంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డిలతో కలిసి మున్సిల్ కార్యాలయంలో ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. స్థానిక ప్రజాప్రతినిధులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, యువకులు, వార్డు సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం గురించి చర్చించాలని కోరారు. పాఠశాలలో పరిశుభ్రత మొక్కలు పెంచడం వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగంపై ్రపజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, వైద్యశాలలో బస్ స్టాప్‌లో మొదలైన వాటిని శుభ్రపరచి, మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ప్రతి మహిళా రోజువారి కొనుగోలు వ్యవహారాల్లో తప్పకుండా చేతి సంచి వాడాలని సూచించారు. నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలలో పిచ్చి




మొక్కలు తొలగించడానికి ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో కలిసి అధికారుల శ్రమదానం నిర్వహించి, పరిసరాలను శుభ్రపరుచుకోవాలని కోరారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారిపై స్వచ్ఛతను పచ్చదనంపై విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గంధం యాదగిరి, షాబుద్దీన్, చందర్రావు, తిపిరిశెట్టి సుశీల రాజు, కర్రి శివ సుబ్బారావు, మదార్, కాంగ్రెస్ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, గుండపనేని నాగేశ్వరరావు, వంటి పులి శ్రీనివాస్, అల్వాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శద్ధ వహించాలి

**నడిగూడెం,ఆగస్టు05, ప్రభాతవార్త :**



మండలంలోని కరివిరాల పాఠశాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ .. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని కాల్చి చల్లార్చిన నీటినే తాగాలని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని అన్నారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా యోగా క్రమం తప్పకుండా చేయాలన్నారు. చేతుల పరిశుభ్రతను పాటించాలన్నారు. శారీరక వ్యాయామం పట్ల దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుదర్శన్, విజయ్‌కుమార్, మహేశ్వరి, రమాదేవి, గీత, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు డబ్బాలతో రైతుల ఆందోళన



**మునగాల ప్రభాతవార్త:**
రుణమాఫీకి అర్హత ఉన్న బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమకు అన్యాయం జరిగిందని పురుగు మందు డబ్బాలతో ముందు ఆందోళనకు దిగారు మండల పరిధిలోని రేపాల గ్రామంలో కెనరా బ్యాంక్ ముందు రేపాల, నరసింహులగూడెం, విజయ రాఘవపురం, సీతానగరం, జగన్నాధపురం, కలకోవా ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పూట బ్యాంకు తెరవగానే బ్యాంకుకి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీకి అర్హుల జాబితాలో తమ పేర్లను చేర్చకపోవడంతో రుణమాఫీ జరగక ఆర్థికంగా తాము నష్టపోయామని వారు ఆరోపించారు. రైతులు బ్యాంక్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గేటు ముందు బైఠాయించారు. బ్యాంకులో 1500 మంది తమ పాసుబుక్కులు పెట్టి వ్యవసాయ రుణం తీసుకోగా కేవలం 300 మందికి మాత్రమే రుణమాఫీ వర్తించిందని వారు తెలిపారు. 1200 మందికి రుణమాఫీ వర్తించకపోవడంలో బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని వారు తెలిపారు. అధికారుల తప్పిదం వల్లనే ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ వర్తించలేదన్నారు. రైతుల ధర్నాకు స్థానిక కాంగ్రెస్, సీపీఎం పార్టీ నాయకులు మద్దతు తెలియజేసి స్వయంగా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. పురుగు మందు డబ్బాలతో రైతుల ఆందోళన సంఘటన విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు బ్యాంకు వద్దకు చేరుకోగా పోలీసులు స్థానిక బ్యాంకు అధికారులు రుణమాఫీ సమస్యని బ్యాంకుపై అధకారులకు తెలియజేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రైతులకు నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సారిక చిన్న రామయ్య, చిట్యాల మోహన్ రెడ్డి, గండు వీరబాబు, రావులపెంట వెంకన్న, సిపిఎం మండల కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ పశు వైద్యశాలలో వనమహోత్సవం

**కోదాడ ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో వనమహోత్సవం పురస్కరించుకొని సోమవారం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య మామిడి, ఏగీస, జిల్రేగి మొక్కలను నాటారు. ప్రాంతీయ పశువైద్యశాల ప్రాంగణం హరితమయంతో, వైద్యం కోసం వచ్చే పశు పోషకులకు పశువులకు నీడ, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకై మొక్కలు నాటినట్లు తెలిపారు. కోదాడ పరిసర గ్రామాల పశుపోషకుల ఉపయోగార్ధం 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు ఎస్సీ, ఎస్టీ కేటగిరీ రైతుల కోసం అందుబాటులో ఉన్నాయని, భూమి, పశువులు ఉన్న రైతులు మేలైన పశుగ్రాసం కొరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యశాల సిబ్బంది రాజు, ప్రశాంత్, చంద్రకళ, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సామర్థ్యాల పెంపుకు చర్యలు

**నడిగూడెం,ఆగస్టు05, ప్రభాతవార్త :**
విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు గాను విద్యాశాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చర్యలు చేపట్టింది. 3,6,9 తరగతుల విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి సామర్థ్యాలను తెలుసుకునేందుకు కృషి చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ద్వారా జాతీయ స్థాయిలో మూడేళ్ళకు ఒకసారి పాఠశాలలో సర్వే చేపడుతుంది. గతంలో 2017 -2021లో నిర్వహించగా .. ఈ సారి నవంబర్‌లో చేపట్టేందుకు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కృషి చేస్తుంది. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల్లో విద్యాసామర్ధాలను చేసుకునేందుకు పరిక్షలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను, ఉపాధ్యాయులను సిద్ధం చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎంపిక చేసిన పాఠశాలల్లో 3,6,9 తరగతుల వారీగా తెలుగు, సైన్స్, ఇంగ్లీష్, గణితం, సాంఘిక శాస్త్రంలో శిక్షణ ఇచ్చారు. వీరు మండల స్థాయిలో బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఈ నెల 3 నుంచి 5 వరకు శిక్షణ ఇచ్చారు. నమూన పరీక్ష బోదన చార్టుల తయారీపై, విధానాలపై శిక్షణ ఇచ్చారు. సబ్జెక్టుల్లో పరీక్షలను నిర్వహించి ప్రతిభను తెలుసుకోనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సారి మంచి ఫలితాలను సాధించేందుకు జిల్లా విద్యాశాఖ యంత్రాంగం కృషి చేస్తుంది. జిల్లాను 9 క్లష్టర్‌లుగా విభజించారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు సాధించిన విద్యాసామర్థ్యాలపై చేపట్టిన నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే ఫలితాల ఆధారంగా విద్యా, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. నవంబర్‌లో నిర్వహించే జాతీయ సాధన సర్వేలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలను సాధించేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. మండల క్లస్టర్ స్థాయిలో నోడల్ అధికారులు విషయ నిపుణులతో పాఠశాలలను పర్యవేక్షిస్తారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో ఉంచేందుకు విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు.

## మునగాలలో విద్యుత్ అంతరాయం

**మునగాల ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు ఏఈ వికాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల ఇండస్ట్రియడల్ ఫీడర్ మరమ్మత్తులు చేపట్టేందుకు అంతరాయం ఉన్నట్లు చెప్పారు. దీన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మండలంలో స్వచ్ఛధనం - పచ్చదనం

**నడిగూడెం,ఆగస్టు05, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీలు చేపట్టారు. గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ నెల 9 వరకు ఈ కార్యక్రమం గ్రామాలలో కొనసాగు తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. సీజనల్ వ్యాధులు దరి చేరకుండా తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, పశువైద్యాధికారి రవికుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశావర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# ఎటువంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నల్గొండ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ యజమానులతో ప్రకాశం బజార్‌లోని కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోషియేషన్ హాల్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్‌లో భాగంగా డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా వినియోగదారులకు ఎటువంటి డాక్టర్ మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజక్షన్లను మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించుటకు నియమ నిబంధనల ప్రకారం లైసెన్స్ ఉండాలని లైసెన్స్ ప్రకారమే మందులు విక్రయించాలని తెలిపారు. ఎవరైన డ్రగ్ లైసెన్స్ లేకుండా ఔషధాలను విక్రయిస్తే స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అలవాటు ఫార్మింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నందున ఇటీవల నల్గొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో మెడికల్ షాపు పైన కేసు పెట్టడం జరిగిందని అన్నారు. 18(సి) ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940లోని సెక్షన్ 27(బి) ప్రకారం సంబంధిత లైసెన్స్ ప్రకారం బిల్ నెంబర్, డాక్టర్ పేరు,




వినియోగదారుని పేరు డ్రగ్ పేరు అన్ని రిజిస్టర్‌లో నమోదు చేయాలని లేని యెడల శిక్షార్హులు అవుతారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్‌ఎంపిలకు మత్తు మందులు విక్రయించకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడవాలని అన్నారు. జిల్లాలో ఎవరైన రిపిటెడ్‌గా వినియోగించే వారి సమాచారం సంబంధిత యజమానులు అందించాలని అన్నారు. అట్టి సమాచారం గురించి జిల్లా పోలీస్ కార్యాలయం డ్రగ్ కంట్రోల్ ఫోన్ నెంబర్ 8712602666కి తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచ బడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ అశ్విన్‌కుమార్, కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోషియేషన్ అధ్యక్షులు వేంకటపతి, సెక్రటరీ పరమాత్మ, ట్రెజరర్ గోవిందు మరియు మెడికల్ షాపు యజమానులు పాల్గొన్నారు.




## బాలింతలకు తల్లిపాలపై అవగాహన

కొండమల్లేపల్లి, ఆగష్టు 5 ప్రభాతవార్త:



బాలింతలకు, గర్భిణీలకు ఐసీడీఎస్ సీడీపీవో సరళ, సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా అవగాహన కల్పించారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించి అనంతరం ఇంటింటికి వెళ్లి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహారం గురించి అవగాహణ కల్పించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల వద్దకు వెళ్లి అంగన్‌వాడీ కేంద్రం అందించే బాలామృతం, గుడ్లు, పాలను సది ్వనియోగం చేసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ హాయంలో మహిళలకు రక్షణ కరువైంది




నకిరేకల్ 05 ప్రభాతవార్త

కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ కరువైందని లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని హంస ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు లక్ష్మీ, పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనసూయ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం(పిఒడబ్ల్యు) నల్లగొండ జిల్లా 7వ మహాసభలు బూరుగు లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలలో మహిళ హక్కుల కోసం పోరాడి అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభకు ముందు పిఒడబ్ల్యు జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూరుగు లక్ష్మమ్మ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనసూయ,. హంస ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమభాగం కోసం గత అర్ధ శతాబ్దంలో పిఒడబ్ల్యు అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహ హింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పిఒడబ్ల్యు బలమైన పోరాటాలు చేసిందని తెలిపారు. పేరుకు మహిళలకు 33 శాతం పార్లమెంట్‌లో చట్టం చేసిన అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ మల్ల యోధులపై బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడ్డారు. బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు. దేశంలో ఈ ఘటనలతో బిజెపి ప్రభుత్వ వైఖరి మహిళల పట్ల స్పష్టరించిందని ఆమె అన్నారు. పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు దేవిడ్‌కుమార్ ముగింపు ఉపన్యాసం చేస్తూ మహిళలు ఐక్యంగా సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. నేడు అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధిలో ఉన్న పని ప్రదేశాలలో అన్ని రకాల హింసలను దాడులను ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళా పోరాటాలు బలంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు చైతన్య, పజ్జూరు ఉపేంద్ర, పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడోజు నాగలక్ష్మి, ప్రమీల, సువర్ణ, రజిత, సువార్త, రమా, దేవి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు లేకుండా చేయండి సారూ..

కాతాగి..తాగి మా మొగోళ్లు ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారంటూ మహిళల ఆవేదన

బెల్టు సాపులపై మరోసారి ఎమ్మెల్యే కోమటిరెడ్డి సీరియస్

మహిళల ముందే పోలీసు ఉన్నతాధికారులను పిలిచి బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడైనా బెల్టు షాపు నిర్వహించినట్లు సమాచారం అందినా వెంటనే ఉక్కుపాదం మోపాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నారాయణపురంలో సోమవారం పర్యటించిన సందర్భంగా మహిళలు తమ గోడును ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. మా మొగుల్లు తాగా తాగి ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేయగా, వెంటనే స్పందించి ఎక్కడైనా మద్యం విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ బెల్టు షాపును పూర్తి స్థాయిలో అరికట్టాలన్నారు. బెల్టు షాపులను అరికట్టని పక్షంలో మహిళలు తనకు ఫోన్ చేయాలని, మీకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ జగన్, మాజీ ఎంపిపి ఉమాదేవి తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కొండమల్లేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: గ్రామాలలో ్లని ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని కొండమల్లేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో స్వచ్ఛదనం - పచ్చదనంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాటా్డారు. ఈ కార ్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీవో శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అధికారులకు, గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం అధికారులందరూ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి 2కెరన్ నిర్వహించారు. నాగార్జున గ్రామర్ హైస్కూల్‌లో మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలకు అధికారులు వెళ్లి ప్రజలతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో రామోహన్‌రావు, ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీవో నర్సింహా రావు, ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, ఈవో డాకునాయక్, డీసీ రాజు, ఏపీఎం శ్రీనివాస్, ఏపీవో రామచంద్రం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్, ఐకేపీ, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే శిక్ష తప్పదు - ఎస్సై

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, అది మన గ్రామంలోని గుడితో సమానమైన స్థలం అని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొందరు ఆకతాయిలు పాఠశాల ముగిసిన తరువాత వచ్చి క్రికెట్ వంటి ఆటలు ఆడడమే కాకుండా ఫర్నీచర్‌ను కూడా ధ్వంసం చేస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఫిర్యాదు మేరకు ఆయన పాఠశాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించి మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మాత్రమే పాఠశాలలోని ప్రవేశించాలని, ఇతరులు లోనికి ప్రవేశించినా, ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పాఠశాల విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న ఆకతాయిల దుశర్యలకు అడ్డుకట్ట వేయడానికి కృషి చేస్తున్న పోలీసు సిబ్బంది చర్యల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కతజ్ఞతలు తెలిపారు.




## స్నేహితుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

నకిరేకల్ 05 ప్రభాతవార్త స్నేహితుల దినోత్సవం సందర్భంగా సోమవారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నకిరేకల్ పట్టణ వైస్ చైర్మెన్ ఉమారాణి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ వార్డు మెంబర్ పద్మ, కౌన్సిలర్లు ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకొని స్నేహబంధానికి గుర్తుగా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు.



# కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన చిల్కూరు ఐశ్వర్య

..చదువుకు పేదరికం అడ్డుకాదు

..ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు,5ఆగష్టు,ప్రభాతవార్త:

ఇటీవల టిజిపిఎస్సీ ప్రకటించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫలితాల్లో కనగల్ మండలం జి.ఎడవెల్లి గ్రామానికి చెందిన చిలుకూరి ఐశ్వర్య సివిల్ ఇంజనీరింగ్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.ఈమె చండూరు గాంధీజీ విద్యాసంస్థలో పదవ తరగతి వరకు చదివారు.కాగా ఏఈఈ ఉద్యోగం సాధించినందుకుగాను పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు సోమవారం ఐశ్వర్యను శాలువాకప్పి జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వరకు గాంధీజీ పాఠశాలలో చదువుకొని ఇంటర్ నల్లగొండ ప్రగతి జూనియర్ కళాశాలలోనూ,విఎన్ ఐటి నాగపూర్‌లో బిటెక్ పూర్తి చేసిందని ఆగష్టు 2న ప్రకటించిన ఏఈఈ ఉద్యోగ పోటీ పరీక్ష ఫలితాలలో సివిల్ ఇంజనీరింగ్ ఉద్యోగానికి ఎంపికైందని తెలిపారు.ఐశ్వర్య తండ్రి చేనేత కార్మికుడని, తాను



కష్టపడి కూతురిని చదివించారని, ఆమె చదువకు పేదరికం అడ్డుకాలేదని , ఆమెను ఆదర్శంగా తీసుకొని పిల్లలందరూ కష్టపడి చదవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న ,ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,ఐశ్వర్య తండ్రి చిలుకూరు వెంకటేశం, పులిపాటి రాధిక, ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

చండూరు,5ఆగష్టు,ప్రభాతవార్త:



తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత పాల్గొని మాట్లాడుతూ తల్లులు శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని,దానివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి,జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపించాలన్నారు.ఏ ఇతర డబ్బాపాలు తాపవద్దని సూచించారు.తల్లిపాలతో బిడ్డకు సరైన పోషక విలువలు అంది వారి పెరుగుదలకు దోహద పడతాయని, అన్ని రకాల పోషకాలు అందుతాయని తెలిపారు.తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలుమాత్రమే తాగించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ శోభ,పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడీ టీచర్లు పి.శిరీష, ఎం.పుష్పలత, ఎఎన్ఎం లక్ష్మి,ఎంఎల్‌హెచ్ పి.స్వాతి,ఆశావర్కర్లు, తల్లులు, అంగన్వాడీ పిల్లలు,బాలింతలు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిఎం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా మద్దోజు సుదీర్‌బాబు

చండూరు,5ఆగష్టు,ప్రభాతవార్త:

విశ్వకర్మల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్న అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా చండూరు పట్టణానికి చెంఇన మద్దోజు సుదీర్‌బాబును నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మల శ్రేయస్సుకోసం ఏబివిఎం కృషి చేస్తుందని అన్నారు.సుధీర్‌బాబు చండూరు మండల అధ్యక్షులుగా, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా విశ్వబ్రాహ్మణుల ఐక్యతకోసం రాష్ట్ర పక్షాన కృషి చేయాలని రాష్ట్ర పక్షాన నియామక పత్రాన్ని అందజేశారు. విశ్వకర్మల సమైక్యతకోసం స్వచ్ఛందంగా పని చేసే



విశ్వబ్రాహ్మణులు మండల కమిటీలుగా ఏర్పాటు కావాలని,వారికి రాష్ట్ర కమిటి తరుపున సహాయ సహకారాలు ఉంటాయిని, కమిటి నియామకాల తరువాత వారికి కార్యాచరణలు అప్పజెప్పడం జరుగుతుందని మద్దోజు సుదీర్‌బాబు ఈ సందర్భంగా తెలియ జేశారు. సుధీర్‌బాబు నియామకం పట్ల మండల,జిల్లా స్థాయి స్వర్ణకార మనుమయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నాగారం 05 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సంపతి నరసయ్య కూతురు సంపతి గౌతమి రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60,000 రూపాయల చెక్కును స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్ సోమవారం తిరుమలగిరిలోని క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదల పాలిట వరం లాంటిదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, నాతి వీరమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, రావుల సత్తయ్య, ఎండోమెంట్ చైర్మెన్ గట్టు లక్ష్మికాంత్, పానుగంటి నరసింహారెడ్డి, వల్లాల రామయ్య, పంది అవిలయ్య, పంది ఉప్పలయ్య, మందుల వెంకన్న, బత్తుల కరుణాకర్, జాన్‌వెస్లీ, వల్లాల భాను, యాట భాస్కర్, తిగుళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కెరళ వరదబాదితుల సహాయార్ధం విరాళాల సేకరణ

రామన్నపేట, ఆగస్టు5 ప్రభాతవార్త



కెరళ వరదబాదితుల సహాయార్ధం సోమవారం సి.పి.యం నాయకులు మండల కేంద్రంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య మాట్లాడుతూ కెరళలో ప్రకృతి విపత్తు సంభవించి కొండచర్యలు విరగిసడి వందలాదిమంది మృత్యువాతకు గురై, అనేక ఇండ్లు నేటమట్టమయ్యాయని, ఆపదలోఉన్న కెరళ ప్రజలను ఆదుకోవడం మానవత్వంతో స్పందించాల్సిన భాద్యత మనందరిపైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరెందర్, నాగటి ఉపెందర్, ఆముద ఆంజనేయులు, అప్పం సురెందర్, పుట్టల ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## వడత్య మంగ్లా మృతి బాధాకరం

...మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,5ఆగష్టు,ప్రభాతవార్త:



నేరేడుగొమ్ము కాచరాజుపల్లి గ్రామానికి చెందిన వడత్య మంగ్లా మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం కాచరాజుపల్లి గ్రామంలో మంగ్లా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను రవీంద్రకుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమంగ్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంగ్లా ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, వడత్య బాలు, రమావత్ కిషన్,తదితరులు ఉన్నారు.

## డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

...కంబాలపల్లి ఆనంద్



**చింతపల్లి,5ఆగష్టు,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో చాము పీడిత ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలోని డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే అమలు చేయాలని ఈ నెల 9న నల్లగొండలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సోమవారం కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రచార జిపి యాత్ర ప్రారంభించి ఆయన మాట్లాడుతూ 2016లో జివో ఎంఎస్107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి 60 రోజుల్లో 30 టిఎంసిల నీరు జిల్లాలోనిసింగరాజుపల్లి,గొట్టిముక్కల,చింతపల్లి,లక్ష్మణాపురం,శివన్నగూడెం రిజర్వాయర్‌లను నింపి సాగునీరు అందించి దేవరకొండ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ,కాల్వ పనులు, పర్యావరణ అనుమతులు,తదితర కారణాలవల్ల జరగలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజల నుండి తిరుగుబాటు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు.వెంటనే ముఖ్య మంత్రి స్పందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న నల్లగొండలో ప్రాజెక్టు సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి వుడుగుండల రాములు,పిఎపల్లి మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్, యాదయ్య, ఎండి సర్ధార్, ఏర్పుల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఎంపిడివో జయలక్ష్మి

**చిట్యాల రూరల్, ఆగస్టు 05, ప్రభాతవార్త:** పసిపిల్లలకు తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఎంపిడివో జయలక్ష్మి పేర్కొన్నారు. చిట్యాల మండలం లోని ఉరుమడ్ల, వట్టిమర్తి, నేరడ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా బాలింతలు, గర్భిణీలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలను తాగించాలని, ఫలితంగా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. బిడ్డపుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలతో పౌష్టికాహారం, పోషకాలు అందించి రోగాల నుంచి రక్షించే అమృతంగా దోహదపడుతాయని వివరించారు. గర్భిణీలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, వైద్యురాలు మాదవి,



పంచాయతీ కార్యదర్శులు సిద్ది వీర సోమయ్య, పరమేష్, వెంకటేశ్వరరావు, హెచ్ఎం జానకి, ఏఎన్ఎం స్వరాజ్యం, నాగరాణి, విజయ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు అంజమ్మ, లలిత, ధనమ్మ, రజిత, ఇందిర, అరుణ, అలివేలు మంగమ్మ, సుజాత, జ్యోతి, నాగరాణి, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.




# తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి

కేతేపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కొర్లపాహడ్ గ్రామంలో అంగన్వాడీ మరియు హెల్త్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, హెల్త్ అసిస్టెంట్ వీరబ్రహ్మచారి, మాజీ ఎంపిటిసి సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి తల్లి బిడ్డకు ఇచ్చే మొదటి బహుమతి తల్లిపాలు అని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా తల్లిపాలు బిడ్డకు పట్టించడం వలన ఎలాంటి వ్యాధులు రాకుండా నివారిస్తుందని రోగనిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రత్నమ్మ, నాగమణి, ఎఎన్ఎం సతీమ్మ, ఆశా వర్కర్ కార్యకర్త సైదమ్మ, సుజాత తల్లులు పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ప్రభుత్వం దళితులకు చేసింది శూన్యం :నకిరెకంటి మొగులయ్య

రామన్నపేట, ఆగస్టు5 ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు దాటినా నేటికీ దళితులకు చేసింది శూన్యమని బి.జె.పి దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య స్పష్టం చేశారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లోన్లు ఇస్తామని ఇప్పటివరకు ఆ ఊసేలేదని, ఇప్పటికైనా నిరుపేద నిరుద్యోగ యువతీ,యువకులకు రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగేఅంబేద్కర్ అవాజ్ యోజన పథకం కింద అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు 12లక్షల రూపాయలను అందజేయాలని, ముఖ్యమంత్రి దళితులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మాదూరి ప్రభాకర్‌రావు, వనం అంజయ్య, దావునూరి వెంకటేశం, కట్టా యాదయ్య, రచ్చ ఆనంద్, రాపోలు గణేష్, భువనగిరి వెంకటేశం పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్ అందజేత

చిట్యాల రూరల్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఇప్పించాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదానాయక్ ఆగ్రామానికి చెందిన బోయపల్లి వెంకన్నగౌడ్, రుద్రారపు లక్ష్మణ్‌ల దృష్టికి తీసుకెళ్ళారు. ఆ పాఠశాల పూర్వవిద్యార్థి, తమ తోటి మిత్రుడు మొర్సుగూడెం గ్రామానికి చెందిన బెల్లంకొండ లింగస్వామికి వారు తెలుపగా ఆయన వెంటనే స్పందించి రూ. 8వేలతో కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్స్‌ను సోమవారం ఆపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తన మిత్రులు ప్రధానోపాధ్యాయుడితో విద్యార్థులకు



అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా భావించి, సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో చదివి అత్యధిక మార్కులతో జాతీయ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ఆవుల మాధవి నందిపాటి మహేష్, వలిగొండ సురేష్, హెచ్.స్వామి, రుద్రారపు వెంకన్న, బాగం బద్రీనాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేతేపల్లి మండల కేంద్రములో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

కేతేపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:




స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండల కేంద్రము నందు మండల ప్రత్యేకాధికారి డి. శ్రీనివాస్‌రావు, ఎంపిడివో, తహశీల్దార్, హెడ్‌మాస్టర్, టీచర్స్, ఏడబ్ల్యూ వర్కర్స్, ఆశా, ఎఎన్ఎం, ర్యాలీ నిర్వహించడం జరిగింది. శానిటేషన్, కుక్కలకు స్టేరిలైజేషన్ గురించి ప్రభుత్వం ఇన్స్టిట్యూట్స్ క్లీనింగ్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్‌తో ఆసుపత్రి మొత్తం తనిఖీ చేసి మౌలిక వసతుల గురించి చర్చించడం జరిగిందని కేతేపల్లి ఎంపిడివో బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసుదన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. అర్చన, కేతేపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

చిట్యాల రూరల్, ఆగస్టు 05, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన తిరుమలనాథ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ బాలగోని రాజు గౌడ్ తండ్రి బాలగోని నర్సింహ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆగ్రామంలోని నర్సింహ నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నర్సింహ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య, మాజీ సర్పంచి మర్రి జలేందర్‌రెడ్డి, సుంకరి యాదగిరి, మాజీ ఉప సర్పంచి బాతరాజు రవీందర్ నాయకులు ముద్దసాని రమణారెడ్డి, కందాటి రమేష్‌రెడ్డి, తిరుమలయ్య, ఆవుల జానయ్య, వలిగొండ రామచంద్రం, సిందె ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

రామన్నపేట, ఆగస్టు5 ప్రభాతవార్త

కల్లుగీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య తెలిపారు. మండలంలోని ఉత్తటూరు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అమరుల యాదిసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కల్లుగీత కార్మిక ఉద్యమాలలో పనిచేస్తూ అమరులైన బొమ్మగాని ధర్మభిక్షం, ఖైరు మల్లయ్య, తోట్ల మల్సూరు, సూదగాని ఎల్లయ్యలాంటి ఎ ందరో అమరవీరులు కల్లగీత కార్మికుల సంక్షేమం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో కార్మికుల సమస్యల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పులి భిక్షం, మునుకుంట్ల లెనిన్, గడ్డమీది సత్తయ్య, పబ్బు యాదయ్య, చెరుకు శ్రీనివాస్, మునుకుంట్ల స్వామి, కర్నాటి మధు పాల్గొన్నారు.



# అమ్మమ్మ రుచులు హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం కొర్లపాహడ్ ప్లాజా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మమ్మ రుచులు హోటల్‌ను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.





# నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా రిజిస్ట్రేషన్‌లు



**మొదటి పేజి తరువాయి**

పనిచేసే కొంతమంది సబ్ రిజిష్టర్‌లు తన పలుకుబడిని ఉపయోగించుకుని స్థానచలనం కదలకుండా విశ్వప్రయత్నాలు చేశారు. ఏది ఏమైనా యేండ్ల తరబడి నుంచి తిష్టవేసిన సబ్ రిజిష్టర్‌లను ఆగష్టు 01న బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలవడ్డాయి. ఇదిలా ఉండగా ... బదిలీల ప్రక్రియకు ముందే నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్‌లు చేసిన సబ్ రిజిష్టర్‌ల కొంతమంది బాగోతం ప్రభుత్వం దృష్టికి వెళ్ళడంతో విజిలెన్స్ శాఖ కూపీ లాగేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ప్రధానంగా యాదాద్రి జిల్లాలో కీలకమైన రెండు సబ్ రిజిష్టర్‌ల కార్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలోని సిబ్బంది నిర్వాకంపై గత రెండు రోజులుగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. కాగా ... ఇతర జిల్లాల నుంచి యాదాద్రి జిల్లాలో బదిలీల్లో భాగంగా విధుల్లో చేరినట్లే చేరి మరుసటి రోజే దీర్ఘకాలిక సెలవులపై సబ్ రిజిష్టర్‌లు వెళ్తుండడంతో సంబంధిత అధికారులకే అంతుచిక్కడం లేదు. చౌటుప్పల్, మోత్కూరు, యాదగిరిగుట్ట సబ్ రిజిష్టర్‌లు ఇటీవల విధుల్లో చేరి దీర్ఘకాలిక సెలవులపై వెళ్ళారు. భువనగిరి రామన్నపేట, సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో బదిలీ అయిన సబ్ రిజిష్టర్‌లు విధుల్లో చేరాల్సి ఉంది. నలా కన్వర్షన్ పొందితే చాలు అనధికారిక లే అవుట్‌లు అయిన దర్జాగా రిజిస్టేషన్ చేసేస్తాం, తమకు ఇవ్వాల్సింది ఇస్తే చాలు అన్న కోణంలో యాదాద్రి జిల్లాలో కొంతమంది రిజిష్టర్‌లు పూర్తిగా నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయాన్ని భారీగా గండి కొట్టించారన్న ఆరోపణలు లేకపోలేదు. రియలేస్టేట్ వ్యాపారం ఊపందుకుంటున్న మూడు సబ్ రిజిష్టర్ కార్యాలయాల పరిధిలోని రియలేస్టేట్ వ్యాపారులతో రైటర్‌ల ద్వారా సబ్‌రిజిష్టర్లు దొడ్డి దారిన బేరసారాలు కుదుర్చుకుని నిబంధనలను తుంగల్లో తొక్కారని స్థానికులు కొంతమంది నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో విధుల్లో చేరినట్లే చేరి అలా దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్ళిన కొంతమంది సబ్‌రిజిష్టర్‌లు తన పలుకుబడిని ఉపయోగించుకుని తిరిగి పాత స్థానాలకే బదిలీ చేయించుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత భూమలతో పాటు నాలా కన్వర్షన్‌ల పేరుతో అధికారిక లే అవుట్‌లలో జూలై నెలలో కొనసాగిన రిజిస్ట్రేషన్‌ల డాక్యుమెంట్లపై కూపీ లాగితే అక్రమాలకు పాల్పడ్డ కొంతమంది సబ్ రిజిష్టర్‌ల బాగోతాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు సైతం లేకపోలేదు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా రిజిస్టేషన్‌లు చేసి శాఖపరమైన చర్యలకు గురైన సబ్ రిజిష్టర్‌లకే కీలకమైన సబ్ రిజిష్టర్ కార్యాలయాలకు బదిలీ చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.








# నిధులు రాక భారమైన నిర్వహాణ

**మొదటి పేజి తరువాయి**




భారంగా తయారయింది. ప్రతినెలా రూ.9వేల నిర్వహణకు గత ప్రభుత్వము నిధులు విడుదల చేసింది. ప్రస్తుతము నిలుపుదల చేయడంతో నిర్వహణ లోపం కారణంగా రైతు వేదికలు అధ్వాన స్థితికి చేరుకుంటున్నాయి. రైతు వేదికల పరిసరాలను శుభ్రం చేసేందుకు నియమించిన కార్మికులు కూడా మానేశారు. నిత్యం శుభ్రం చేయకపోవడంతో రైతు వేదికల్లో దుమ్ము, ధూళి దర్శనమిస్తుంది. అధికారులు వస్తే కూర్చునే పరిస్థితి కనిపించడం లేదు. గత ప్రభుత్వము రైతు వేదికల్లో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు అని ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వహణ లోపం కారణంగా అడపాదడపా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాలు ఉన్నాయి. 314 రైతు వేదికలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 82 రైతు వేదికలు, నల్లగొండ జిల్లాలో 140 రైతు వేదికలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 92 రైతు వేదికలు ఉన్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో అధికారులంతా రైతు వేదిక వద్దకు చేరుకొని రైతులకు పంటల సాగుకు సంబంధించి సూచనలు సలహాలు ఇస్తుంటారు. వేదికల నిర్వహణ లోపం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుచోట్ల గ్రామాలకు దూరంగా రైతు వేదికల నిర్మాణము చేపట్టడంతో రక్షణ కొరబడింది. కనీసం మంచి నీటి సౌకర్యం కల్పించే నాధుడే కరువయ్యారు. కొన్ని చోట్ల వ్యవసాయ శాఖ అధికారులే సొంత ఖర్చులు భరించి రైతు వేదికలను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. రైతు వేదికల నిర్వహణ గాను ప్రతి నెల ఒక్కొక్క రైతు వేదికకు రూ.9వేలు మంజూరు చేయాలి, తాగునీటికి రూ.500, పరిశుభ్రతకు రూ.3వేలు, మరమ్మతులకు రూ.1000, విద్యుత్ చార్జీలకు రూ.1000, స్టేషనరీ జిరాక్స్‌కు రూ.1000, శిక్షణ ఖర్చులకు రూ.2,500 ప్రతినెల మంజూరు చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల నిర్వహణ విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అధికారులు సొంత ఖర్చులు భరించి రైతు వేదికలను శుభ్రం చేయక తప్పడం లేదు. ఇదిలా ఉండగా రైతు వేదికల నిర్వహణకు రావాలసిన నిధుల విషయమై ప్రభుత్వానికి విన్నవించినట్లు వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు పేర్కొన్నారు. నిధులు మంజూరు కాగానే నిర్వహణకు వినియోగించినట్లు వారు పేర్కొన్నారు. రైతు వేదికలు అధ్వాన స్థితికి చేరకముందే నిర్వహణకు నిధులు మంజూరు చేసి కార్యక్రమాల అమలకకు సహకరించాలని పలు రైతులు ప్రభుత్వాన్ని కోరుకున్నారు.

# జన సంద్రంగా చెర్వుగట్టు

## వేదమంత్రోచ్చరణల మధ్య లక్ష పుష్పార్చన

**నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా కోరిన కోరికలు తీరుస్తున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి నెల అమావాస్య పూజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.ఇదే క్రమంలో వారాంతపు సెలవులు, ఆషాఢమాసం అమావాస్య అందునా ఆదివారం కలిసిరావడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తర్చుకోడానికి పెద్దఎత్తున తరలి వచ్చారు.నల్లగొండ జిల్లా నలుమూలలనుండే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలనుండి తరలి వచ్చిన భక్తులతో గుట్ట ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది.ఘాట్‌రోడ్డుపై నుండి ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది.స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.వేల సంఖ్యలో భక్తులు స్వామి వారి సన్నిధిలో నిద్రచేయడానికి వాతావరణానికి కూడా భయపడకుండా అక్కడే ఉండి పోయారు.అమావాస్య రోజున స్వామి వారిని దర్శించుకుని ఆయన సన్నిధిలో నిద్రిస్తే ఎటువంటి శారీరిక మానసిక రుగ్మతలైనా తొలగిపోతాయనే తమ నమ్మకం అన్ని భక్తులు అక్కడే నిద్రచేయడానికి ఉపక్రమించారు.పెరిగిన రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నా, అంచనాకు మించి భక్తులు రావడంతో కొన్ని అసౌకర్యాలు కలిగినవి.ఉదయం నుండి స్వామి వారి నిత్య కేంకర్యాలు, అభిషేక అర్చనలు నిర్వహించిన అర్చకులు సాయంకాలం స్వామి వారి మహామండపంలో వేదమంత్రోచ్చరణల మధ్య లక్షపుష్పార్చన నిర్వహించారు.ఎంతో భక్తి శ్రద్ధలతో శివనామస్మరణ చేస్తూ భక్తులు అమితమైన భక్తి పారవశ్యంతో లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని తిలకించి తరించారు.గట్టు ప్రాంతమంతా పంచాక్షరీ మంత్రంతో మార్మోగుతూ ఆధ్యాత్మిక పారవశ్యం కలిగించింది.నెలకొక సారి అమావాస్య రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున అధికారులు మరిని ర్వాట్లు చేయాలని భక్తులు కోరారు.కార్యక్రమంలో ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం, ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, అనేక ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.శ్రీ రామలింగేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో రాత్రంతా భజన కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారిని ఆరాధించారు.



# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దవూర, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై రాష్ట్రం లోనే 12,769 గ్రామపంచాయతీలో 52వేల మంది కార్మికులు మల్టిపర్పస్ వర్కర్‌తో పనిచేస్తున్నారు. గత ప్రభుత్వం మల్టిపర్పస్ వర్కర్ పేరుతో తీసుకొచ్చిన విధానం నైపుణ్యం లేని పనులు చేయడం వలన విద్యుత్ స్థంబాలు ఎన్నిక కార్మికులు ట్రాక్టర్ నడిపిన కార్మికులు అనేక మంది చనిపోవడం జరిగింది. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాల గురించి మన గ్రామపంచాయతీ కార్మిక విస్మరించింది. పీఎఫ్ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత ్వం చర్యలు చేపట్టాలని కోరుతూ ఈనెల 8వ తేదీన జరిగే ఒక్కరోజు సపాయి బంద్ పేరుతో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లోని అత్యవసర సేవలైన మంచినీటి సరఫరా విదు ్యత్ నిర్వహణ తదితరులను కూడా బహిష్కరించి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. పంచాయతీరాజ్ కమిషనర్‌కు 4వ తేదీన సమ్మెలకు వెళ్లుతామని సమ్మె లెటర్ ఇచ్చాం. ఈ లెటర్‌ను అనుసంధానం చేసుకొని పెద్దవూర మండల పంచాయతీ అధికారికి, పంచాయతీ కార్యదర్శులందరికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల యూనియన్ అధ్యక్షులు మంగారెడ్డి, ఉపాధ్యాక్షులు కృష్ణ, ప్రధాన కార ్యదర్శి ఊర ప్రభాకర్, శ్రీనివాస్ నాయక్, అంజిరెడ్డి, హనుమంత్, రాజారావు, రాజు, పెద్దులు, వేణు, సురేష్ , తులసి, లాలు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దస్త్రాలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**చిట్యాల, ఆగస్టు 05, ప్రభాతవార్త:**

పెండింగ్ ఉన్న ధరణి దస్త్రాలను సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన తహశీల్దార్ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిష్టర్‌తోపాటు ధరణి ఫైళ్ళను పరిశీలించారు. కార్యాలయంలో అన్ని



రికార్డులను క్రమ పద్ధతిలో నిర్వహించాలని, సిబ్బంది సైతం సకాలంలో కార్యాలయానికి హాజరు కావడమే కాకుండా, క్రమపద్ధతిలో పనిచేయాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ ఫైళ్ళు తక్కువగా ఉన్నందున వేగాన్ని పెంచి రెండు, మూడు రోజుల్లో పెండింగ్ దస్త్రాలు తగ్గించాలని తహాశీల్దార్‌కు సూచించారు. ధరణికి సంబంధించి రకమైన సమస్యలు వస్తున్నాయి. ధరణి సమస్యలపై ప్రజలు కార్యాలయానికి వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డు గదిలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయానికి భూముల పని నిమిత్తం వచ్చిన వారితో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన కిష్టయ్య తనకు రెండు గుంటల భూమి పాసుపుస్తకంలో తక్కువగా వచ్చిందని, ఆ సమస్య పరిష్కారం నిమిత్తం వచ్చానని రైతు తెలిపారు. అలాగే వెలిమినేడు గ్రామానికి చెందిన కె. మురళికృష్ణ, పిఓబిలో దరఖాస్తు నిమిత్తం కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

**డివిఎస్ ఫణికుమార్**

*మిర్యాలగూడ, అగస్టు 5 ప్రభాతవార్త*

గురుకుల పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతు చొరవ చూపుతామని పిఆర్టియూ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డివిఎస్ ఫణికుమార్, కాళం నారాయణరెడ్డిలు అన్నారు. సోమవారం మిర్యాలగూడ అర్బన్‌శాఖఅధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గురుకులాల టైం టేబుల్ మార్పిడి, 010 పద్దు ద్వారా వేతనాలు, హెల్త్‌కార్డులుతదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఉపాధ్యాయుడు పిఆర్టియూ సభ్యత్వంతీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఇంచార్జి ప్రిన్సిపల్ కృష్ణనాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాశీయాదవ్, గోపి, జిల్లా బాధ్యులు నాగలత, హబీబా, మండలశాఖ బాధ్యులు రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అనుముల సైదిరెడ్డి, కిశోర్, రంగారెడ్డి, అంబటి శ్రీను, ఉపాధ్యాయులు కృష్ణయ్య, సృజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో అరోగ్యం

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**

*మిర్యాలగూడ, అగస్టు 5 ప్రభాతవార్త*

తల్లిపాలు బిడ్డకు ఎంతో అరోగ్యాన్ని కలిగిస్తాయని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. సోమవారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని గాంధీనగర్ సెక్టార్‌లోని విద్యానగర్-2 అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల అవశ్యకతపై తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమె రాట్లాడుతూతల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, బిడ్డ పుట్టిన తర్వాత మొదటి గంటలోపు తల్లిపాలను ఇవ్వాలని, బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని, ఇతర ఏ అహార పదార్థాలు ఇవ్వరాదన్నారు. 6 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు అహారం కూడా అందించాలని, తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయని తెలిపారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా, తల్లులకు రొమ్ము క్యాన్సర్, గర్భాషయ



క్యాన్సర్ తదితర వ్యాధులురాకుండా ఉంటాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అనేది ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజీమాబేగం, టీచర్లు సిహెచ్‌ఉమారాణి, హెల్పర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు, గ్లౌజుల అందజేత

**-25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి**

*మిర్యాలగూడ, అగస్టు 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివన్నారు. దుమ్ము దుర్వాసననడుమ నిత్యం పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి వారికి మాస్కులు, గ్లౌజులు అందజేసినట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల అరోగ్యమే మన అరోగ్యంగా భావించాలని కోరారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తున్నట్లు తెలిపారు.

## మార్కెట్ కార్యదర్శిగా వెంకటేశం

*మిర్యాలగూడ, అగస్టు 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా ఈ.వెంకటేశం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైద్రాబాద్ గడ్డి అన్నారం మార్కెట్ నుండి బదిలీపై వచ్చిన వెంకటేశ్వం మాట్లాడుతూ మార్కెట్ అధాయం పెంపుతో పాటు రైతులకు అన్ని సౌకర్యాలుకల్పిస్తానని పేర్కొన్నారు. ఇక్కడ పనిచేసిన శ్రీధర్ హుజూర్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ మార్కెట్ ఉద్యోగుస్తుల రాష్ట్ర అధ్యక్షులుచిలక నర్సింహ్మారెడ్డి, ముక్రం, మిర్యాలగూడ మార్కెట్ సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్, ఉమామహేశ్వర్, ఈశ్వర్, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం,పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

*త్రిపురారం,5ఆగష్టు,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి వందనపు శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు ,వైద్య ఆరోగ్యశాఖ,ఉపాధిహామీ సిబ్బంది,ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన అవగాహహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యం పచ్చదనంపై అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేసేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ భాగస్వాములై సామాజిక బాధ్యతతో నిర్వహించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజు గ్రామాలలో జరగవలసిన కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిర్దేశించిన కమిటీల ద్వారా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి,పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పకడ్బంధీగా నిర్వహించాలన్నారు.పారిశుధ్య కార్మికులు,ఏఎన్ఎంలు,ఆశవర్కర్లు ,అంగన్వాడీ టీచర్లు,క్షేత్ర సహాయకులు తదితర వివిద శాఖల సిబ్బందిని స్వయం సహాయక,యువజన,స్వచ్ఛంద సంఘాలను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపడివో కున్‌రెడ్డి విజయకుమారి,ఎంపివో నారా బత్తోజు సుధీర్ కుమార్,ఎపివో శ్యామల,మండల సమాఖ్య అధ్యక్షురాలు మంగమ్మ,ఎపిఎం అశోక్ కుమార్,పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్,తదితరులు ఉన్నారు.అదేవిదంగా మండలంలోని పలు గ్రామాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఆయా గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో అన్ని శాఖల గ్రామస్థాయి సిబ్బంది సిబ్బంది,అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యుల,ఉపాద్యాయల భాగస్వామ్యంతో నిర్వహించారు.




# వెంకటరామాపురం ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

*మేళ్లచెరువు ఆగష్టు 5 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో సోమవారం జరిగిన గ్రామసభలో డాక్టర్ ఉషారాణి, ఆకాశపు పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సభలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టగానే తల్లి ముర్రుపాలు ఇవ్వాలి

*మేళ్లచెరువు ఆగష్టు 5 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాలలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు దేవిశెట్టి రమణ, గుగులోతు రజిని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత గంటలోపులో తప్పనిసరిగా తల్లి ముర్రుపాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తదుపరి 24 నెలల వరకు తల్లిపాలు ఇస్తూ పోషకాహారాలు పెట్టాలని కోరారు. తల్లిపాలలో గల ముఖ్యమైన పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో ఉల్లి ప్రియాంక, కనకమ్మ, సుగుణ, మరియమ్మ, శ్రీవిద్య, సునీత, దాదమ్మ, లక్ష్మి, వెంకటరమణ, త్రివేణి, జయమ్మ, నీల, జ్యోతి, కైల, వెంకటరమణ, కళావతి, పూలాబాయి, సుఖీభాయి, వరలక్ష్మితోపాటు గర్భిణీలు, బాలింతలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై ఇంటింటి ప్రచారం




*త్రిపురారం,5ఆగష్టు,ప్రభాతవార్త:*

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని పెద్ద దేవులపల్లిసెక్టార్ పరిధిలోని పెద్దదేవులపల్లి అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గృహ సందర్శనతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గరిభణీలు,బాలింతలు,కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని అన్నారు.పుట్టిన ప్రతి శిశువుకు 6నెలల వరకు తల్లిపాలను పట్టించాలని,దానితో రోగనిరోధక శక్తి పెరగడంతోపాటు వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు.పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,గ్రామసు లు,తదితరులు ఉన్నారు.

## బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

*భువనగిరి ప్రభాతవార్త:*

నేతన్న బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండి.కామిల్ తెలిపారు. నేతన్న బీమా పథకానికి అర్హులైన జిల్లాలోని చేనేత కార్మికులు, మరమగ్గాల కార్మికులు, ఇతర అనుబంధ కార్మికులు ఈనెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకములో నమోదైన కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా సహాయం అందుతుందన్నారు. 18 నుండి 59 సంవత్సరాలలోపు చేనేత కార్మికులు, అనుబంద కార్మికులు జౌళిశాఖ కార్యాలయములో దారఖాస్తు చేసుకోవాలన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

### మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్,ఎంపిడివో ఆంజనేయులు

మోతె,5ఆగష్టు,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పరిశుభ్రత పచ్చదనంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రారంభిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్,ఎంపిడివో ఆంజనేయులు సోమవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయిలో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం రోజువారి కార్యక్రమాలలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 5వ తేదీన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు,స్వయం సహాయక బృందాలు,యువతతో ర్యాలీలు నిర్వహించాలని 6వ తేదీన తాగునీరు,వర్షపు నీరుకు సంబందించి క్లోరినేషన్,7న మురుగునీటి కాల్వలు




శుభ్రంచేయడం,గుంతలను పూడ్చుడం,8వ తేదీన ప్రజారోగ్యం, వీధికుక్కల వల్ల ముప్పుపై దృష్టి సారించాలని. 9వ తేదీన ప్రభుత్వ కార్యాలయాలు,బహిరంగ ప్రదేశాలు శుభ్రపరచడం,ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం,పచ్చదనంతో కాలుష్య నివారణ

### మండల ప్రత్యేక అధికారి రాములు

పెన్‌పహాడ్,5ఆగష్టు,ప్రభాతవార్త:

స్వచ్ఛదనం,పచ్చదనంతో వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని మండల ప్రత్యేక అధికారి రాములు,మండల అభివృద్ధి అధికారి జె.వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుండి గ్రామ చివరి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను నివారించవచ్చని ,పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని ,ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం ద్వారా గ్రామాలలో సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. అనంతరం గృహాల మధ్య దోమలు వ్యాప్తి చెందకుండా మందు పిచికారి చేయాలని సూచించారు. స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమాన్ని అన్నిగ్రామాలలో




నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఏవో కృష్ణ సందీప్, పిహెచ్‌సి డాక్టర్ స్రవంతి,టిపి ఏకస్వామి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు,తదితరులు పాల్గొన్నారు.

# బోడెపురి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### -సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి రంగారెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:



సీపీఎం సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపురి వెంకటేశ్వరరావు ఆశయ సాధనకై కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపురి వెంకటేశ్వరరావు వర్ధంతిని నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సబ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, నగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, మేకన పోయిన శేఖర్, ధనియాకుల శ్రీకాంత్, జిల్లపల్లి నరసింహారావు, కందాల శంకర్ రెడ్డి, దేవారం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, కామల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజల భాగస్వాములు కావాలి

గుండాల ప్రభాతవార్త:



స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని మండల ప్రత్యేక అదికారి గూడ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. నేటి నుండి తొమ్మిదో తారీఖు వరకు జరిగే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజల భాగస్వాములై మన గ్రామాన్ని మనమే బాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల సంస్థలు బాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల సంస్థలు అధికారులు భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా ఇళ్ల మధ్యన ఉండే నీటి గుంటలు, దోమలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ధనుంజయ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఏపీఓ ఇమ్మానియేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ షమీంబి, సిఆర్పి దేవనబోయిన లింగయ్య యాదవ్, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఏవో అరుణ

మోతె,5ఆగష్టు,ప్రభాతవార్త:



సోమవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఎసి అనుబంధ సంస్థ నేస్తం సిబిబిఓ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఫెర్టిలైజర్ షాపును ఏవో అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం నుండి ఎరువులు,విత్తనాలను రైతులకు నాణ్యమైన సరసమైన ధరలకు విక్రయిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో సతీష్,అధ్యక్షుడు బొక్క ఉపేందర్‌రెడ్డి, కోశాధికారి డి.రాములు, డైరెక్టర్‌లు జానయ్య,వీరన్న,ఎస్ రామిరెడ్డి నారాయణ,మల్లయ్య, సాలయ్య,ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### దోసపహాడ్ లిఫ్టుకు నీటిని వదిలిన కాంగ్రెస్ నాయకులు

పెన్‌పహాడ్,5ఆగష్టు,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని దోసపహాడ్ కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సద్దల నాగే గౌడ్ అన్నారు. నాగార్జున సాగర్ నిండటంతో ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయ ంగా ఈ కాల్వకు అనుసంధానమై ఉన్న దోసపహాడ్ లిఫ్టు నుండి రైతు లతో కలిసి కాలువలకు నీటిని విడుదల చేసి మాట్లాడారు. రైతులు లిఫ్టు ద్వారా అందించే నీటిని పంటల సాగుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ ంకులు,రైతులు కొండేటి భిక్షంరెడ్డి,మల్లెపెల్లి వెంకటేశ్వర్లు, చింతల రాములు, కొండేటి రాంబాబు,దొంగరి విద్యాసాగర్, చిన్న వెంకటా ఒడ్డి,సింగం వెంకన్న, బొబ్బరి నవీన్,శిరస్సు రఘు,చింతల రమేష్, దొంగరి రామయ్య,టిడిపి నాయకులు శెట్టిపల్లి సైదులు,లిఫ్ట్ ఆపరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

భువనగిరి ప్రభాతవార్త:



సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కకుమార్ రెడ్డి ప్రగతినగర్‌లో 21కోట్ల 80లక్షలతో చేపట్టే నీటిసరఫరా పనులకు శంకుస్థాపన చేశారు. అనం తరం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో 25 కోట్లతో నిర్మించే ఐసియు బ్లాక్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ ఎం.దశరథ, మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నాయకులము కాదు మేము సేవకులమే

తుర్కపల్లి ప్రభాతవార్త: నాయకులం కాదు మేము మీ సేవకులమే అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోవు కాలంలో పర్యావరణాన్ని పరిరక్షించి ఆరోగ్యాలను మంచిగా కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, మొక్కలతో ఆక్సిజన్ విడుదలై ఆయురారోగ్యాలతో బతుకుతామని అన్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, జెడ్పి సీఈవో శోభారాణి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -ఎంపీడీవో ఇందిరా

మోటకొండూర్ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఇందిర అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మండల అధికారులతో కలిసి సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు నిర్వహించే స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్



కుమార్, ఎంపీఓ రాజశేఖర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:





ప్రజల క్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నుండి ఈనెల 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభ్తువం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగేతో కలిసి పట్టణంలోని 33వ వార్డు కిసాన్ నగర్‌లో ప్రారంభించారు. వార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం రాష్ట్రం మొత్తం మీద అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రారంభమైందని, ఇలాంటి మంచి కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరో వచ్చి చేయాలని అనుకోకుండా స్వచ్ఛందంగా మనమే చేసుకుంటే ఇలాంటి కార్యక్రమాలు సఫలీకృతం అవుతాయని, పరిశుభ్రత పచ్చదనంతో మన పరిసరాలు సుందరంగా అవుతాయని అన్నారు. త్వరలో త్రాగునీరు సమస్య తీరుతుందని, త్వరలో ముఖ్యమంత్రిని కలిసి భువనగిరి అభివృద్ధి కోసం వంద కోట్ల నిధులు కోరనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ సెక్రటరీ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.. గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రజల మేలుకోసం రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాలను సోమవారం నుండి ఈనెల 9వ తేదీ వరకు చేపట్టిందని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలలో ప్రజలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. జిల్లా కలెక్టర్ హనుమంతే కే.జెండగే మాట్లాడుతూ.. సోమవారం గ్రామాలు, మున్సిపాలిటీలలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాల అవగాహనపై ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, 6వ తేదీన త్రాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, 7వ తేదీన మురికి కాలువలు, నీటి నిలువ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, 8వ తేదీన సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణకు చర్యలు, 9న డ్రైడే సందర్భంగా ప్రభుత్వం సంస్థలలో పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెద్ద మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ కె.గంగాధర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 421 గ్రామాలలో, 6 మున్సిపాలిటీలలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజుల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.దశరథ, కౌన్సిలర్ అవంతిక క్రాంతి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మనోహర్, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రలజు, మహిళా సంఘాలు ప్రతినిధులు, విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు ఉపవాస దీక్ష

ఆలేరు ప్రభాతవార్త: ఆలేరు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక్కరోజు ఉపవాస దీక్ష చేపట్టారు. దీక్షలో కూర్చున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్‌కు పూలమాలవేసి సిపిఐ జిల్లా



కార్యదర్శి గోదా శ్రీరాములు ఉపవాస దీక్షను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకొని ఇప్పుడు ప్రభుత్వం చేపట్టాక కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఆలేరు రెవెన్యూ డివిజన్‌కు అన్ని అర్హతలు కలిగి ఉన్నాయని, స్థానిక సంస్థలకు ఎన్నికల ముందే ప్రకటించాలని, లేనియెడల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ ఉపవాస దీక్షకు అఖిలపక్ష పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం, మంగా నర్సింహులు, పేరపు రాములు, ఐలి సత్తయ్య, మండల కార్యదర్శి కనకయ్య, సామి, గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ డాక్టర్ మురహరి, పలు సంఘం నాయకులు, వ్యాపారవేత్తలు తదితరులు సంఘీభావం తెలిపారు.

# స్వచ్ఛతనం పచ్చదనం ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలి

ఆలేరు ప్రభాతవార్త: స్వచ్ఛతనం పచ్చదనం ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవ ేశపెట్టిన స్వచ్ఛతనం పచ్చదనం మొదటిరోజు జరిగిన కార్యక్రమం



ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, జుకంటి శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మి, మేనేజర్ శారదా, పిడి పూల నాగాయ్య, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల పరిది .లోని చాడ గ్రామంలో 1వ, 2వ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వపి ాంచారు. తల్లిపాల ప్రావ ఖ్యత గురించి అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింత లకు అవగా హన కల్పించారు. అనంత రం అన్న ప్రసన్న కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని నిర్వపి ాంచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుబ్బురి సుజాత, ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ శోభ, లలిత, లక్ష్మి, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంతోనే వాతావరణ సమతుల్యత

## మున్సిపల్ చైర్మన్ ప్రకాష్

*నేరేడుచర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త*

స్వచ్ఛదనం పచ్చదనంతోనే వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని నేరేడుచర్ల మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి శివాజీనగర్ వరకు ర్యాలీ నిర్వహించి డెంగ్యు బాధితులను పరామర్శించిన సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను నివారించవచ్చని, పచ్చదనంతో వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛదనం పాటించాలని కోరారు. అనంతరం గృహాల మధ్య దోమల మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలకసరిత సైదిరెడ్డి, కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లూరు




సాయి, బానోతు లలిత, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వమైనది స్నేహబంధం

## - నేరేడుచర్ల ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హరివిల్లు అధ్యక్షురాలు శ్రీలత

*నేరేడుచర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త*

అన్ని బంధాల్లో కన్నా అపూర్వమైనది స్నేహబంధమని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు అన్నారు. ఆమె సోమవారం నేరేడుచర్లలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హరివిల్లు ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు మహిళలందరు సామూహికంగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని బంధాలు రక్త సంబంధాలే ఉంటాయి కానీ ఏ సంబంధం లేకుండా మన మనసులో భావాలకు తగ్గట్టుగా ఒక మనిషి ఉండటం స్నేహానికి ప్రతీకలాంటిది. ప్రతి ఒక్కరికి ఎన్నో కష్టాలు నష్టాలు, లాభాలు, సంతోషాలు, దుఖాలు అన్ని ఉంటాయి. కానీ అది పంచుకునే మనిషి మనసు మాత్రం ఒక స్నేహబంధంలో మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. కష్ట సుఖాల్లో పాలు పంచుకునే ఒక జీవితంలో



చాలా ముఖ్యం. పురాణాలలో కుచేలుడు, శ్రీకృష్ణుడు స్నేహబంధానికి గుర్తుగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారని తెలిపారు. అనంతరం మహిళలు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం పట్టణ మహిళ అధ్యక్షురాలుకందిబండ వాసంతి, రాచకొండ నాగలక్ష్మి, మాశెట్టి విశాల, కట్ట జ్యోతి, దొండపాటి జ్యోతి, కొణిజేటి సుజాత, పులిజాల ఊర్మిళ, తడకమల్ల అరుణ, పారేపల్లి సునీత, కట్ట మాధవి, నీల కళ్యాణి, చిత్తనూరి నమత, కె.నిర్మల, పొనుగోటి శోభ, గరిణె శ్రీదేవి, చిత్తనూరి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజస్థంభం ఊరేగింపు

*నేరేడుచర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి దేవాలయంలో ఈనెల 17, 18, 19 తేదీల్లో ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా ప్రతిష్టించనున్న ధ్వజస్థంభఊరేగింపును సోమవారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ప్రతిష్ట ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించనున్న ఈ ధ్వజస్థంభాన్ని వరంగల్ నుండి ప్రత్యేక వాహనంపై నేడు నేరేడుచర్లకు తీసుకొని రాగా గ్రామ శివారులో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సంప్రదాయసిద్దంగా పూజలు నిర్వహించి పట్టణంలోని ప్రధాన వీధుల్లో మేళతాళాలతో, బాణసంచాతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థలదాత కొణతం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగన్న, శ్రీధర్, మాజీ చెరువు సంఘం చైర్మన్ యామిని



వీరయ్య, మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, విజయదుర్గ ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, యారవ సురేష్, దుర్గారావు, చిన్నపల్లి శ్రీనివాస్, ఐల శ్రీనివాస్, చిట్యాల శ్రీను, దొంతిరెడ్డి వెంకట రమణారెడ్డి, పూర్ణ చంద్రారెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, కీత కనకారావు, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, వెంకట రామయ్య, కదారి ఎల్లయ్య, రమణ, పులిజాల వెంకటరమణారావు, పాలాయి గోపాలకృష్ణ, గజ్జల కోటేశ్వరరావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యరక్షకు దోమలను నివారించాలి

*మేళ్లచెరువు ఆగష్టు 5 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల అవగాహన సదస్సులో మండల స్పెషల్ ఆఫీసర్ డిసివో ఎస్.పద్మ, ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సభ్యులందరు ఆరోగ్యములను రక్షించుకునేందుకు దోమలను, ఈగలను పూర్తిస్థాయిలో నివారించాలని కోరారు. గ్రామ పరిశుభ్రత, పురవీధుల పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత, పశువుల కొష్టాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. మురికి నీరు నిల్వ లేకుండా వెంటనే తొలగించాలని కోరారు. త్రాగునీరు కలుషితం కాకుండా స్వచ్ఛమైన తాగు నీరు వాడాలని కోరారు. ప్రతిరోజు పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్ గురించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల గురించి, గ్రామ అభివృద్ధి గురించి, ప్రభుత్వ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టుతండ, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాల్లో జరిగిన ర్యాలీలు, అవగాహన సదస్సుల్లో తహసిల్దార్ జ్యోతి, స్పెషల్ ఆఫీసర్లు శ్రీధర్‌నాయక్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ ఉషారాణి, తిరునగరు గోపి, ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్, ఏపివో




కనిశెట్టి శైలజ, కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, సదస్సుల్లో మాట్లాడి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు, అన్నిశాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# బిడ్డకు తల్లి పాలే సురక్షితం

*నేరేడుచర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త*



బిడ్డకు తల్లిపాలే సురక్షితమని నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో అంగన్వాడి కేంద్రం-5 ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలే సంపూర్ణ ఆరోగ్యమని పేర్కొన్నారు. తల్లిపాలు ప్రతి ఒక్కరు పిల్లలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు పాపారావు, నాగుల్‌మీరా, అంగన్వాడి టీచర్ పుష్ప, ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్లు తులసి, పావని, ఆర్పీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

*నేరేడుచర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త*



నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవనామి కన్‌స్ట్రక్షన్ సహకారంతో సోమవారం క్రీడాకారులకు క్రీడా దుస్తులు వాలీబాల్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పిడిలు యాదగిరి, మైసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు ఆగష్టు 5 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి బారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ధనము పచ్చదనం ర్యాలీ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమములో భాగముగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై సోమవారం ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి వివిధ ప్రాంతాలలో చేయవలసిన పనులను గుర్తించారు. 7,8,9 వార్డులో ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం, మొక్కల పెంపకం, పర్యావరణం అంశాలపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, వైస్ చైర్ పర్సన్ కేసిడి సరళ, కౌన్సిలర్లు బత్తుల




శీను, చిరుబోయిన హనుమంతు, ఎల్సోజు నరేష్, కన్నెబోయిన రేణుక, సంకేపల్లి జ్యోతి, గిలకత్తుల ప్రియలత, జూనియర్ అసిస్టెంట్ అజీముద్దిన్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అఖిల, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బంది మెప్మా ఆర్పీలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# తాటిపాములలో స్వచ్ఛదనం పచ్చదానం ర్యాలీ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం గ్రామసభ నిర్వహించి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో ఏ వార్డులలో చేయవలసిన పనులను గుర్తించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం, మొక్కల పెంపకం, పర్యావరణం అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమంపై ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో లాజర్, గ్రామ కార్యదర్శి రాజు, ఏపీఎం సైదులు, సీసీ ఇద్దయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎం సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు,




అంగన్వాడీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపుడు సమస్యలు అసెంబ్లీలో చర్చించాలని వినతి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి వారికి న్యాయం చేకూర్చాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం వినతిపత్రం అందజేశారు. గొర్రెల, మేకల పెంపకం దారులైన గొల్ల కుర్మాలు డీడీలు చెల్లించిన వారికి ఇంతవరకు యూనిట్లు అందలేదని వాటిని ఇప్పించాలని కోరారు. డీడీలు చెల్లించిన వారికి యూనిట్లు ఇవ్వాలని కోరారు. గొర్రెల మేకల పెంపకం దారులకు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జే వినయ్, కదారి లింగయ్య, శ్రీను, లింగయ్య, కొమిరెల్లి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్ అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కౌన్సిలర్ వై.నరేష్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు త్రాగించాలని, ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు అనుబంధ పోషక ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. ముర్రు పాలు అమృతంతో సమానం. తల్లిపాలు పిల్లలకు టీకా మాదిరిగా పనిచేస్తుంది, పిల్లలు వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తాయి పోషణ లోపం



లేకుండా ఉండాలంటే తల్లిపాలు త్రాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్వరూప కుమారి, నరసింహారెడ్డి, రమాదేవి, ఫరీదా, ప్రపుల్లరాణి, అరుణ, జ్యోతి, యాకమ్మ, ధనమ్మ, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మహేంద్ర నాథ్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన షాద్‌నగర్ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించాలని మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూలి పనులు చేసుకొనే దళిత మహిళను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి దొంగతనం ఒప్పుకోవాలంటే దారుణమని విచక్షణారహితంగా కొట్టడం దారుణం అని అన్నారు. పోలీసులపై తీరుపై ఆయన మండిపడ్డారు. ప్రజా పాలనలో దళితులకు రక్షణ కరువైందని ఆరోపించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితురాలికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## ఎమ్మెల్యే సామేలు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామస్తులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం చెట్లను రక్షిస్తే చెట్లు మనల్ని రక్షిస్తాయని తెలిపారు. స్వేచ్ఛాదన పచ్చదనం కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం చేరుకునేలా ఐదు రోజులపాటు అధికారులు కార్యచరణతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీవో శంకరయ్య, ఎమ్మార్వో శేషగిరి రావు, కార్యదర్శి



వెంకన్న, కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, చిప్పలపల్లి పరశురాములు, డైరెక్టర్ సాంగు సురేందర్ రెడ్డి, అధికారులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విఫ్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

సోమవారం ఉదయం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. మొదటగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఓ వెంచర్‌లోని మున్సిపల్ 10 శాతం భూమిలో మొక్కలు నాటారు. స్వామివారి పాదాల వద్ద విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం యాదగిరిపల్లి హయగ్రీవ స్వామి వారి ఆలయ ప్రాంతంలోని ఓ వెంచర్ 10 శాతం భూమిలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రావణ మాసం ప్రత్యేక పూజలు ..మహాలింగార్చన

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

హరిహరులకు ఎంతో ప్రీతికరమైన శ్రావణమాసంలో మహాలింగార్చన, పార్థివ లింగార్చన (పుట్ట మట్టితో) శివలింగానికి అభిషేకములు, అర్చనలు చేయడం ఎన్నో జన్మల పుణ్యమని మన శాస్త్రాలు తెలుపుతున్నాయి.అంతటి మహాభాగ్యాన్ని భక్తులకు కల్పిస్తున్నది మండలంలోని గోపలాయిపల్లిలోని హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం.ఈ నెల 5 నుండి సెప్టెంబర్ 9 వరకు దేవాలయంలో ప్రతి రోజు ఉదయం 10 నుండి 2 గం॥ల వరకు పార్థివ లింగాభిషేకము, సాయంత్రం గం॥4 నుండి రాత్రి గం॥7.30 వరకు మహాలింగార్చన, నీరాజన మంత్రపుష్పం, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఇంచార్జ్ మేనేజర్ అంబటి ఇనాగిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ హరిహర వేదస్మార్థ పాంచరాత్ర ఆగమ పాఠశాల ప్రిన్సిపల్ చేబియ్యం రాఘవశర్మ అవధాని ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలిపారు.అదే విధంగా మాసంలోని 5 సోమవారాలు ఉదయం రుద్రహోమం, మరియు నాలుగు శుక్రవారాలు వరలక్ష్మి పూజ, శ్రీ సూక్త హస్తమములు నిర్వహిచనున్నారు.మహాలింగార్చన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు రూ.416/-, పార్థివ లింగాభిషేకం కొరకు రూ.516/-, మాసంమొత్తం మహాలింగార్చన కొరకు రూ.2016/- చెల్లించి ప్రత్యక్షంగా ఆకానీ పరోక్షంగా ఆకానీ పూజాది కార్యక్రమాలలో పాల్గొనవచ్చుని, మరిన్ని వివరాలకు చేబియ్యం రాఘవశర్మ (9182806945)పై సంప్రదించాలని కోరారు.

## మాజీ సీఎల్పీ నేత అధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

హాలియా, ఆగస్టు 05, ప్రభాతవార్త:



మాజీ సీఎల్పీ నేత అధ్వర్యంలో సోమవారం యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశం నాగార్జునసాగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డిని నాగార్జునసాగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన ప్రతి ఒక్కరూ ఏకగ్రీవంగా మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భానుచందర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన రాష్ట్ర పరిశీలకుడు స్టాలిన్‌బాబు

బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఎస్‌సిఆర్‌టి రాష్ట్ర పరిశీలకుడు డా॥కె.స్టాలిన్ బాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్ఎఎస్ పరీక్షా విధానం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బీబీనగర్, పోచంపల్లి మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఆంగ్ల బాష ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల సముదాయపు ప్రధానో పాధ్యాయులు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యూఢిల్లీకి చెందిన ఎన్సీఈఆర్టీ నుంచి వచ్చిన పీల్డ్ ఇన్వెస్టిగేషన్ సర్వే బృందం వారి మెటీరియల్స్‌ను జనగాం, యాదాద్రి, కరీంనగర్ జిల్లా సంబంధిత ఉపాధ్యాయులకు పంపినీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని న్యాస్ కార్యక్రమంపై పాఠశాల విద్యాశాఖ వారు నిర్దేశించిన సమాచారమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రవికుమార్, ఆర్‌పిలు తదితరులున్నారు.



## ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలి

ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు చేయాలి

జిల్లాకు సాగునీరందించి రైతులకు అండగా నిలవాలి

మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

కృష్ణా జలాలు వృధాగా దిగువకు వెళ్ళకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టి నాగార్జునసాగర్ నుండి పానగల్లు ఉదయ సముద్రంకు నటిని విడుదల చేసి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును నింపి నల్లగొండ జిల్లా రైతులకు సాగు నీరందించి వారికి అండగా నిలవాలని నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారికి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతులందరికీ ఎటువంటి కొర్రీలు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు కేవలం 30 శాతం మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని, మిగతా 70 శాతం మందికి చిన్న చిన్న ఉద్యోగాలు ఉన్నాయని, రేషన్ కార్డులు లేవని కారణాలు చూపించి వారికి రుణ మాఫీ చేయలేదని, ఎటువంటి షరతులు లేకుండా వెంటనే



రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉమ్మడి జిల్లాకు అత్యధిక నిధులు వచ్చేలా చూసి పెండింగ్‌లో ఉన్న ధార్మరెడ్డి, పిల్లాయిపల్లి కాలువలతో పాటు ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరియు బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు సంబంధించిన కాల్వ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.రైతులకు, ఇతర వర్గాలకు ఎక్కడ కూడా ప్రభుత్వ ఇచ్చిన మామీ మేరకు సంక్షేమ పథకాలు అందకపోతే వారికి అండగా తాము ఉంటామని అన్నారు. సమావేశంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, కొండూరు శంకర్, దుబ్బాక శ్రీధర్, పుల్లెంల వెంకట్, సత్తిరెడ్డి, నడింపల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ 2 ప్రెసిడెంట్‌గా సుదర్శన్

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను మోటివేట్ చేస్తూ వారిలో వ్యక్తిత్వ వికాసానికి నిరంతరం కృషి చేస్తున్న మాస్టర్ మోటివేటర్, సెకాలజిస్టు మరియు లైఫ్ కోచ్ గంప నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడిచి విద్యార్థులకు మోటివేట్ చేస్తూ వారిని గైడ్ చేస్తూ ఉన్నత లక్ష్యాల వైపు పరిగెత్తే విధంగా ప్రేరణ కలిగిస్తానని ఇంపాక్ట్ క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజనల్ 2 ప్రెసిడెంట్‌గా నియమితులైన నూనె సుదర్శన్ తెలిపారు.ఇంపాక్ట్ ఫౌండేషన్ గత 27 ఏళ్ళుగా అందిస్తున్న వ్యక్తిత్వ వికాసాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందించి విద్యార్థులకు సేవలందిస్తానని ఆయన అన్నారు.ఈ నెల 1 నుండి 3 వరకు హైదరాబాదులోని హరిహర కళాభవన్‌లో విద్యార్థులకు మరియు యువతకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మోటివేషన్ తరగతుల ముగింపు సందర్భంగా రామకృష్ణ మఠం స్వామీజీ బోధమయానంద స్వామీజీ



మరియు సినీనటుడు డా॥మురళీ మోహన్‌ల చేతుల మీదుగా ఇంపాక్ట్ ఫౌండేషన్‌ను ఇంపాక్ట్ క్లబ్‌గా ప్రమోట్ చేశారు.క్లబ్ ఫౌండర్ గంప నాగేశ్వర్ రావు మరియు సినీ నటులు కె.వి.ప్రదీప్‌లు సుదర్శన్‌ను కాలర్ వేసి నియామక పత్రాలను అందజేశారు.ఇక ముందు కూడా ప్రభుత్వ పాఠశాలలో మోటివేషన్ తరగతులను నిర్వహిస్తానని సుదర్శన్ అన్నారు.

## విధినిర్వహణలో అంకిత భావంతోనే శాశ్వత గుర్తింపు

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త



మనం నిర్వహించే విధులలో అంకిత భావం, నిబద్ధత, క్రమశిక్షణతోనే తోటి సిబ్బందితో పాటు ప్రజల హృదయాలలో కూడా శాశ్వత గుర్తింపు, అందరి మదిలో సుస్థిర స్థానం లభిస్తుందని వైద్యాధికారి డా॥బి.అరుంధతి అన్నారు.ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సిబ్బంది బదిలీలలో భాగంగా నార్కట్‌పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బదిలీపై వెళుతున్న ఆరోగ్య సిబ్బందికి వీడ్కోలు మరియు సన్మాన సభ మండల వైద్యాధికారి పి.శ్రీహరి ఆదిత్య అధ్యక్షతన జరిగిన విడ్కోలు సమావేశంలో ఆమె వ్యాఖ్యానించారు.బదిలీ అయిన వైద్యులు డా॥ అరుంధతి, డా॥ జి.రామకృష్ణ, సిబ్బంది జి.శైలజ, బి.పద్మ, పి.సురేందర్, పి.శ్రీనయ్య, కె.లక్ష్మి నారాయణ, జి.హెచ్. కిశోర్ కుమార్‌లకు శాలువాలు మరియు పులమాలు,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి వారితో తమ అనుభవాలను పంచుకున్నారు.కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ బదుగు శ్రీరాములు స్వాగత ఉపాన్యాసం చేశారు.అనంతరం బదిలీపై వచ్చిన నూతన సిబ్బంది యన్.సుజాత, వెంకటమ్మ, బి.పద్మ, టి.మధుసుధన్‌లకు స్వాగతం పలికారు.కార్యక్రమంలో సిబ్బంది బి.ధనలక్ష్మి, సిహెచ్.సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి : ఎమ్మెల్యే

**మునగాల ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటూ ముందకు సాగుతుందని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటరీ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎడమ కాలువ నుండి ముక్త్యాల బ్రాంచి కెనాల్‌కు నీటి విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. తాగు, సాగు నీటి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రజాఎక్టు నుండి ఎడమ కాలువకు నీటి విడుదల చయడం జరిగిందని, రైతులు నీటిని జాగ్రత్తగా వాడుకుంటూ పంటల సాగు చేసుకోవాలని ఆమె తెలిపారు. అధికారులు మండల పరిధిలోని తాగునీటి అవసరాల కోసం చెరువులు కుంటలు నింపి తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిఈ, ఏఈ మండల ప్రత్యేక అధికారి శిరీష, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీ నారాయణ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్ వెంకట్ రెడ్డి, జానకి రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛదనంతో ఆరోగ్య రక్షణ

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

స్వచ్ఛదనం పచ్చదనంతోనే ఆరోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించి వారిని మొక్కలను నాటడం మరియు చెట్ల రక్షణకు ప్రేరేపితం చేయాలి అని పలువురు నాయకులు అధికారులు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పాఠశాలల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు మరియు పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏపిఓ యాదయ్య, సిహెచ్‌ఓ శ్రీరాములు, ఈఓ సుభానుద్దీన్, ఎంపిటిసిల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జెరిపోతుల భరత్,ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అంగన్‌వాడి ఆశా వైద్య ఆరోగ్య కార్యకర్తలు, ప్రకృతి ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్‌లో జలసందడి

**మొదటి పేజీ తరువాయి**

ప్రస్తుతం ప్రాజెక్టు 8 గేట్లను 5 ఫీట్ల ఎత్తు తెరవడం జరిగిందని సాయంత్రం వరకు మొత్తం 14 గేట్లను తెరవనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇదివరకే నాగార్జుసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా పూర్తిగా సాగు కోసం నీటిని వదలడం జరిగిందని గత సంవత్సరం సాగునీరు లేనందున నీటిని వదలలేదని ఈసారి సాగునీటిని వదిలినందున ఆయకట్టు రైతులందరు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం రిజర్వాయర్‌లో ఉన్న నీటి సామర్థ్యం ఆధారంగా ఈ సంవత్సరం పంటలకు పూర్తిస్థాయిలో నీటిని అందించనున్నట్లు తెలిపారు. కాలువలకు సాగునీటిని కొంచెం కొంచెంగా విడుదల చేస్తున్నామని ఎక్కడైనా కాలువలు బలహీనంగా ఉన్నచోట గుర్తించి వాటికి మరమ్మత్తులు చేస్తూ మూడు నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీటిని వదలనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే చెరువులన్ని





నింపుతామన్నారు. ఆయకట్టు రైతులందరు సాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 584 అడుగుల మేర నీరు ఉందని 14 గేట్ల ద్వారా రెండు లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి వదిలేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందని శ్రీశైలం ప్రాజెక్టు నుండి వచ్చే వరద ఆధారంగా సాగునీటిని పెంచడం, తగ్గించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్లను ఎత్తివేసినందున నది పరివాహక ప్రాంతంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా నదిలోకి స్నానానికి గాని, ఈతకు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నదిలోకి వెళ్లవద్దని పశువులు, గేదేలు, మేకల వంటి వాటిని నదిలోకి తీసుకెళ్లకూడదని ఆయన హెచ్చరించారు. నాగార్జునసాగర్‌కు పై నుండి వస్తున్న వరదను దృష్టిలో ఉంచుకోని గేట్లు ఎత్తే విషయాన్ని ముందుగానే ఆదివారం నుండి ప్రజలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జునరావు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృష్ణ నీటికి పూజలు నిర్వహించారు.

# పచ్చదనం,వాతావరణ సమతుల్యానికై మొక్కలు నాటాలి

**రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని, పచ్చదనం లేకుంటే వర్షాలు రావని వాతావరణ సమతుల్యత ఉండదని కలెక్టర్ అన్నారు. అందువల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన



బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలలో ఉండే పిచ్చి మొక్కలను తొలగించడం, పరిస రాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు నిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించుకునేందుకు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు వాతావరణ సమస్యల కోసం మొక్కలను నాటి సంరక్షించాలని ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని అన్నారు. వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు గాను జిల్లాలో త్వరలో స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఒక మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామస్తులందరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం వేలాది రూపాయలు ఖర్చు చేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా దుస్తులు, పుస్తకాలు నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని గ్రామస్థాయిలో ప్రజలు పూనుకున్నప్పుడే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతాయని అన్నారు. త్వరలోనే నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, ఎన్‌ఆర్‌ఐతో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి సహకారం కోరాలని ఆయన పాఠశాల ప్రదానోపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలలో పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 రోజుల పాటు అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. అనారోగ్యం పాలు కావడానికి మనకు మనమే కారణం అవుతున్నామని అది లేకుండా



ఉండాలంటే ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇలాంటి బాధ్యతతో కూడిన చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కరోనా సమయంలో అపరిశుభ్రత కారణంగా ప్రజలు విలవిలలాడారని ఆయన గుర్తు చేశారు. మొక్కలు నాటకపోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోకపోవడం, శారీరక శ్రమ వంటివి తగ్గిపోవడం వల్ల అనవసరమైన రోగాల జబ్బున పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఇంట్లో కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణాన్ని మంచి పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పచ్చదనం లేనందు వల్లనే వర్షాలు రావడం లేదని అందువల్ల ఖాళీ ఉన్న ప్రతి చోట మొక్కలు నాటాలని చెప్పారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రైవేట్ .పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు దత్తత తీసుకున్నట్లుగానే నకిరేకల్ మున్సిపాలిటీని సైతం మంచిగా తీర్చిదిద్దేందుకు గాను సహకారం అందించాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బాలయ్య అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఉమాదేవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వర్‌రావు, మండల ప్రత్యేక అధికారి పర్సనల్ శాఖ ఏడి కృష్ణ, తహసీల్దార్ జహీరుద్దీన్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంఈఓ నాగయ్య, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అంతేకాక కార్యక్రమానికి హాజరైన వారికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. అంతకుముందు ప్రధాన రహదారి నుండి జడ్పీహెచ్‌ఎస్ వరకు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు.



## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

**గంజాయి టెస్టింగ్ కిట్లతో ముమ్మరంగా తనిఖీలు**

**-మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు**

*మిర్యాలగూడ, అగస్టు 5 ప్రభాతవార్త*





జిల్లా ఎస్పీ అదేశాల మేరకు గంజాయి విక్రయాలు, రవాణా, సేవిస్తున్న వారిపై కఠిన చర్యలు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు హెచ్చరించారు. సోమవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గత నెల రోజుల వ్యవధిలో మిర్యాలగూడ రూరల్, పట్టణ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఐదు కేసులు నమోదు చేసి 35మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మొత్తం 153 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఎస్పీ అధ్వర్యంలో మిషన్ పరివర్తన్ పేరిట గంజాయి రవాణ, విక్రయాలు, సేవించిన 30మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. కౌన్సిలింగ్ అనతరం వారిలో వచ్చిన మార్పును గుర్తించేందుకు ఇద్దరు అనుమానితులకు గంజాయి కిట్లతో టెస్ట్ చేయగా వారికి పాజిటివ్ రిపోర్ట్ రాగా మరో ఇద్దరికి నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్‌కు అవసరమైన గంజాయి కిట్లు(మల్టీ డ్రగ్ వన్‌స్టెప్ టెస్ట్ డివైజ్) అందుబాటులో ఉన్నా యన్నారు. ఇకపై నిత్యం గంజాయి కస్టమ్యూను గుర్తించేందుకు తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సిఐలు సుధాకర్, నాగార్జున, రూరల్ సిఐ వీరబాబులున్నారు.

## కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

**-ఎస్టీ, బీసీలలో వర్గీకరణ చేపట్టాలి**

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



ఎస్సీ ఉప వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరిలో మరింత వెనుకబడిన కులాలకు విడివిడిగా కోటాలు ఇచ్చుకోవడానికి అనుమతించడం సానుకూలమైన అంశమని అన్నారు. రిజర్వేషన్‌ల ఫలితాలు అన్ని వర్గాలకు దక్కాలంటే బీసీలలో వర్గీకరణ చేపట్టాలని కోరారు. బీసీ, ఎస్టీ వర్గీకరణాలు శాస్త్రీయంగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసివచ్చే పార్టీలను కలుపుకొని ఎక్కువ స్థానాల్లో ప్రజా ప్రతినిధి స్థానాలను గెలిపించేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

*నిడమనూరు, అగస్టు 05, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ గ్రామాల్లో పారిశుధ్య నివారణకు మొక్కలు నాటాలని సూచి ంచారు. ఈ కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9వ తేది వరకు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బోనగిరి రమేష్, హెచ్‌ఎం గౌతమ్, ఏపీవో శ్రీనయ్య, ఏపీఎం లక్ష్మినారాయణ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ సైదాబేగం, సెక్రటరీ లింగయ్య, అంగన్‌వాడీ రాజేశ్వరి, వివిధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# ఆలేరు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

తుర్కపల్లి ప్రభాతవార్త:
ఆలేరు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు అన్నారు. తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల రివ్యూ సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ.. గంధమల్ల రిజర్వాయర్‌ను గత ప్రభుత్వాలు 9.4గా నిర్ణయించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము అట్టి గంధమల్ల చెరువును 1.4 టీఎంసీలుగా చేసి ఉన్న చెరువునే కొంచెం వెడల్పుగా చేసి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూస్తామని మామీ ఇచ్చినట్టు తెలిపారు. ఉన్న చెరువునే 1.4 టీఎంసీగా చేసి చుట్టుపక్కల 50వేల ఎకరాలకు నీరును అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందని అన్నారు. గంధమల్ల గ్రామస్తులు, రైతులు ఎలాంటి అధైర్యం చెందకుండా, అపోహలు చెందకుండా 1.4 టీఎంసీలు చేసి చుట్టుపక్కల గ్రామాలకు రైతులకు నీరు అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గ్రామస్తులకు రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న తమను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బెన్



షాలోమి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాడు మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఛాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అన్ని శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తు తక్షణమే పరిష్కరించాలి

భువనగిరి ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టరేటులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 90 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 59, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 10, పంచాయతీ శాఖ 7, విద్యాశాఖ 3, జిల్లా పరిషత్ 2, జిల్లా ఉపాధి కల్పన 2, మున్సిపాలిటీ 2, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, యువజన శాఖ, పోలీసు, నీటిపారుదల శాఖలు ఒక్కొక్కటి చొప్పున అధికారులకు అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.

# రాజాపేట పట్టణ, మండలంలో విచ్చలవిడిగా కుక్కలు, పందులు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రంతోపాటు ఇతర గ్రామాలలో కుక్కలు, పందులు, కోతులు, మేకలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలకు రైతులకు బాటసారిలకు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి అనేక ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోజురోజుకు వాట్టి సంఖ్య పెరగడంతో పాటు బాధితుల సంఖ్య కూడా పెరుగుతుంది. మేకల వల్ల అపరిశుభ్రత పెంచుకున్న మొక్కలు వాటికి ఆహారం కావడం లాంటి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. పందుల విషయంలో మరింత ఇబ్బందికరంగా ఉండడంతో పాటు దుర్గంధం వస్తుంది. కోతుల విషయంలో ఇంట్లోనే వస్తువులతో పాటు ఇంటి బయట ఉండే వస్తువులు కూడా భద్రత లేకుండా పోయింది. దుకాణ యజమానులతో పాటు ఇండ్లలోని తినే వస్తువులు వంట సామాగ్రిని కోతులు ఎత్తుకెళ్తున్నాయి. వాటిని అటకాయించే ప్రయత్నం చేస్తే దాడికి దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొన్ని సమయాల్లో బయట తిరిగే పరిస్థితి కోతుల వల్ల లేకుండా పోయింది. వీటన్నింటి కంటే కుక్కల వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైతులు పొలాల వద్దకు వెళ్లాలన్న, ద్విచక్ర వాహన చోదకులు, నడుచుకుంటూ వెళ్లేవారు, సైకిల్‌పై వెళ్లేవారు అనేక ఇబ్బందులు పడితే కుక్కల దాడికి గురవుతున్నారు. గుంపులు గుంపులుగా కనిపిస్తున్న కుక్కల వల్ల అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు ఇబ్బంది



పడుతున్నారని, గ్రామపంచాయతీలకు ఫిర్యాదు చేసిన లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటితోపాటు గ్రామాల్లో దోమలు పొలాల వద్ద నెమళ్ల అడవిపందుల బెడద ఉందని ప్రజలు చెబుతున్నారు. వీటితో అనారోగ్యం ప్రాణభయం కష్టాలు, నష్టాలు జరుగుతున్నాయని, సమస్య పరిష్కారం చేయాలని వారు కోరుతున్నారు.

# గుట్ట అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ఐసిడిఎస్ ఆలేరు ప్రాజెక్టు పరిధిలోని యాదగిరిగుట్ట సెక్టార్ పాత గుండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. పాప జన్మించిన వెంటనే తల్లిపాలను మాత్రమే తాగించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బా పాలు త్రాగించకూడదని, డబ్బా పాల వల్ల కలిగే అనర్థాలను గురించి తెలిపారు. చిన్నారులకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆ పాలలోని మాంసకృతులలో ఉండే రోగనిరోధక శక్తి ఈ ముర్రుపాలలో ఉంటుంది కావున తప్పకుండా ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, డబ్బా పాలు పట్టకూడదని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతనం పచ్చదనం ర్యాలీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో సోమవారం స్వచ్ఛతనం పచ్చదనం ర్యాలీ నిర్వహించారు. రాజాపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కిషన్, పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి కాలేజీ విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులు, యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం గూర్చి ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేయగా, మహాత్మ గాంధీ కూడలి వద్ద పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి పారుపల్లి వెంకట్ రెడ్డి, అంగన్వాడీ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఆర్థిక సాయం చేసిన విప్ గొంగిడి సునీత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొలుసుల శ్రీనివాస్(45), కీసరి బాల నర్సు గౌడ్(47) పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అందజేశారు. అంతేకాకుండా పార్టీకి అనేక రకాలుగా సేవ చేసిన వారు చిన్న వయసులో అనారోగ్య కారణాలతో ఆకస్మిక మృతి చెందడం అనేది పార్టీకి తీరని లోటని, కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, కోశాధికారి కటకం స్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి కృష్ణ, మాజీ సర్పంచులు గుర్రం సిద్దిరాములు, రామిండ్ల నరేందర్, మాజీ ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లబోదిబో అంటున్న బాధితులు

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గొల్నెపల్లి గ్రామంలో ముగ్గురు వ్యక్తులు రూ.1.5కోట్లు అప్పుచేసి ఉడాయించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపిన వివరాలు గొల్నెపల్లికి చెందిన కొల్లపల్లి వెంకటేశ్(36), కొర్లపల్లి ప్రశాంత్(34), కొర్లపల్లి అనిల్ కుమార్ అనే ముగ్గురు అన్నదమ్ములు గ్రామంలో కిరాణా షాపు నడుపుకుంటు జీవనం సాగిస్తున్నారు. గ్రామస్తులను నమ్మించి గుణగంటి హారిక వద్ద రూ.4,30,000, చిరుగోని శ్వేత రూ.2,30,000, మిర్యాల రూ.10,50,000, కుంభం వెంకట్ రెడ్డి నుండి రూ.13లోలు, మిర్యాల అంజయ్య నుండి రూ.6లక్షలు, అవుశెట్టి రాములు నుండి రూ.8లక్షలు మొత్తం రూ.150 లక్షలు అప్పుచేసి ఉడాయించినట్లు గంగాపురం దైవాదీనం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆ ముగ్గురిపై క్రైమ్ నెం 251/2024 యు/ఎస్ 318(4), 316(2) ఆర్/డబ్ల్యూ 3(5) బీఎన్ఎస్ క్రింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.